


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

గురువారం, 04 డిసెంబర్ 2025

పేజీలు 20




విద్యుత్ ప్రమాదాల నివారణ పై వినూత్న కార్యక్రమం..

విద్యుత్ శాఖ సేవలను కొనియాడిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..

మంత్రి సూచనలు ఆదేశాలతో మెరుగైన సేవలు అందిస్తాం.. ఎస్ ఈ శేషాద్రి శేఖర్

# మీ భద్రతే మా లక్ష్యం..

విద్యుత్ ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ వినూత్న అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యుత్ ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి వాటిని ఎలా నివారించాలి.. తర్వాత ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న అంశాలతో మొబైల్ వాహనం ద్వారా వీడియో ప్రసారం చేయనుంది. అందులో భాగంగా బుధవారం మీ భద్రతే మా లక్ష్యం కార్యక్రమం పేరిట అనంతపురం ఎస్ ఈ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తిరుపతి జిల్లా విజిలెన్స్ ఎస్పి జనార్ధన్ నాయుడు హాజరయ్యారు.



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని శాఖలకు విద్యుత్ శాఖ బ్యాక్ బోన్ వంటిది అని.. ఈ శాఖ ఎంత మెరుగైన సేవలు అందిస్తే ఆ ప్రభుత్వానికి అంత మంచి పేరు వస్తుందన్నారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలో విప్లవాత్మక మార్పు నకు నాంది పలికాయి అన్నారు. వివిధ అంశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో తీసుకొచ్చిన సంస్కరణలు నేడు దేశమంతా అమలు చేస్తున్నారంటే అది చంద్రబాబు నాయుడు దర్శనికతకు నిదర్శనం అన్నారు.

మిగతా 4లో



# మీ మొబైల్ మీ ఇంటికే!!

## అనంతపురం ఎస్పీ వినూత్న ప్రజాసేవా కార్యక్రమానికి శ్రీకారం!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పోలీసుశాఖ ప్రజల సేవలో మరో వినూత్న అడుగు వేసింది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆలోచనతో ప్రజలకు అత్యవసరమైన మొబైల్ ఫోన్లను స్టేషన్‌కి రాకుండానే వారి ఇంటి వద్దకే అందించేందుకు రూపొందించిన "మీ మొబైల్ మీ ఇంటికి" కార్యక్రమం గురువారం నుండి ప్రారంభం కానుంది. పోలీసు స్టేషన్లకు పలుమార్లు తిరగాల్సిన ఇబ్బందులు తొలగించేందుకు, అత్యాధునిక సాంకేతికతను వినియోగించి , చాట్ బాట్ ద్వారా నమోదైన ఫిర్యాదులను పరిశీలించి, ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్లను సంబంధిత యజమానులకు నేరుగా వారి గృహాల వద్దకే అందజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అనేక మొబైల్ ఫోన్లు ఇప్పటికే సంబంధిత పోలీసు స్టేషన్లలో సిద్ధంగా ఉండగా, గురువారం మొదలుకుని గ్రామ, మండల, పట్టణ పోలీసు బృందాలు ప్రజల ఇళ్లకు వెళ్లి మొబైల్స్ అందజేయనున్నాయి. పోలీసు శాఖలో ప్రజలకు మరింత చేరువయ్యే

మిగతా 2లో



# రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

**మురడి - తమ్మేపల్లి ప్రధాన రహదారిని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రైతులను బాగు కోరే, రైతులకు న్యాయం చేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని మురడి - తమ్మేపల్లి ప్రధాన రహదారి నాబార్డ్ నిధులతో రూ. 70 లక్షలతో ప్రధాన రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టారు.. రహదారిని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు ప్రారంభించారు.. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రసంగిస్తూ రైతులను బాగుపరిచే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వం అని రైతులకు రాయితీతో కూడిన సేంద్రియ పరికరాలను, ప్రభుత్వం రాయితీస్తుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకునే పాపాన పోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు యు. ఉమామహేశ్వరమ్మ,

మిగతా 3లో

# మెప్మాలో నిండుకున్న నిర్లక్ష్యం!

**సమయపాలన పాటించని అధికారులు**

ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గాలికి

పీఎం చిరు సహాయనిధి పథకంలో అనేక అవకతవకలు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్**

గుంతకల్ పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఒక టిపిఆర్ఓ, ఒక టీఎంసీ, ఏడు మంది సిఓలు పనిచేస్తున్నారు. అయితే వీరు సమ యానికి కార్యాలయానికి రావడం, కార్యాలయానికి వచ్చినటువంటి డ్వాక్రా సంఘాల సభ్యులు, లీడర్ల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం లాంటివి చేయాల్సి ఉంది. అయితే ఆ విధంగా ఎవరు చేయడం లేదని చెప్పవచ్చు. అందులో కొందరు మాత్రమే సమయానికి వచ్చి కార్యాలయంలో ఉంటున్నారు. మరి కొందరు అక్కడ ఉన్నాం ఇక్కడ ఉన్నామని సాకులు చెబుతూ తమ ఊర్ల నుంచి ఉదయం11:30, 12 గంటలకు కార్యాలయానికి వస్తున్నారు.

మెప్మాలో అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా నిండుకుంది. సమయపాలన పాటించడం, ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం, ప్రజల సమస్యలు తీర్చడంలో ఆ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు.

వివరాల్లోకి వెళ్తే..

అదిలా ఉండగా ప్రతి ఇంటికి తక్కువ ఖర్చుతో విద్యుత్ వెలుగులు నింపాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకానికి శ్రీకారం చుట్టారు. అయితే డ్వాక్రా సంఘాలలో అనేకమంది మహిళలు ఉంటారని వారికి మెప్మా సిబ్బంది ద్వారా తెలియజేస్తే పథకం బాగా అమలవుతుందని పథకం యొక్క ప్రారంభంలో అవగాహన కల్పించి వీరికి అప్పుచెప్పారు. అంతేకాకుండా ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువగా విద్యుత్ బిల్లు వస్తుందని...

03

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ



కూడేరు, మేజర్ న్యూస్: కూడేరు మండలం కదదరకుంట. గ్రామం నందు వైస్సార్సీపీ నాయకులు మాజీ మండల కన్వీనర్ కురుబ రామ చంద్ర అధ్యక్షతన బుధవారం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు , రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైలెడ్డి రామచంద్రారెడ్డి కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి మండల యూత్ కన్వీనర్ కేశన్న హాజరు అయినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఊరవ కొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ... మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం బొమ్మనహాళ్ నందు బుధవారం ఎస్ ఎస్ ఏ ఆఫీస్ అనంతపురం నుంచి గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత తనిఖీ చేశారు. ల్యాబ్ ఆఫీసర్ నారాయణ స్వామి, ఎంఈఓ మల్లికార్జున, సిఆర్పి ఇస్మాయిల్ తనిఖీల్లో పాల్గొన్నారు. అన్ని రకాలుగా పిల్లల దగ్గర మాట్లాడడం వాళ్ళ చదువుపరంగా అడగడం, నైతిక విలువలు, చదువుకున్నటువంటి ప్రాధాన్యత పిల్లలకు తెలియచెప్పారు. కుట్లు అల్లికలు, మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్ పదవ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్, మెగా పిటిఎం 3.0 బాగా సక్సెస్ చేయాలని, ఇంటర్మీడియట్ విద్యాపరంగా ఇలా ప్రతి సందర్భంలోనూ అందరూ స్టాఫ్ దగ్గర ఇంట్రాక్ట్ అవ్వడం 100% రిజల్ట్ తీసుకురావాలని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ ఇంప్రూవ్ మెంట్ రావాలని పిల్లలందరికీ స్టాఫ్ కు తెలియజేశారు.

## కోడలిపై దాడికి దిగిన మామకు రిమాండ్

**ఆస్తి తగాదాలతో కోడలి రెండు చేతులు విరగ్గొట్టిన మామ**

**చట్టాన్ని అధిగమిస్తే ఎవర్ని ఉపేక్షించం - ఎస్ఐ లోకేష్**



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల వాణి అనే అమ్మాయి పై, సొంత మామే దాడి చేయడం, దాడిలో ఆమె రెండు చేతులు విరిగిపోయినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. ఎస్సై లోకేష్ వివరాలు ఇలా ఉన్నాయి... తిప్పేపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల పవన్ కుమార్ గత సంవత్సరంలో బైక్ యాక్సిడెంట్లో మరణించాడని, అతని భార్య వాణిని మృతుని పవన్ తండ్రి ఎరుకుల గోవిందప్ప రాత్రి సమయంలో వాణిపై దాడికి పాల్పడి, ఆమె రెండు చేతులు విరిగాయని ఎస్ఐ పేర్కొన్నారు. గతంలో పలు పోలీస్ స్టేషన్లో ఎరుకుల గోవిందప్ప పై దొంగతనం, సారాయి కేసులు కేసులు ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎరుకుల వాణి ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు రాత్రి సమయంలో ఎరుకల గోవిందప్ప కోడలపై దాడి చేశారని, కోడలపై దాడికి ఆస్తి తగాదాలే కారణమని ఎస్ఐ తెలిపారు. కోడలపై దాడికి పాల్పడిన ఎరుకుల గోవిందప్పపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఉండాలని, చట్టాన్ని అధిగమించి, దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే చట్టపరంగా వెళ్లాలని మండల ప్రజలకు ఎస్ఐ లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## మీ మొబైల్ మీ ఇంటికే!!

మొదటి పేజీ తరువాయి

విధంగా రూపొందించిన ఈ సేవ జిల్లా ప్రజల్లో సానుకూల స్పందన రాబడుతోంది. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతతో పాటు వారి ఆస్తి రక్షణ కూడా పోలీసుల బాధ్యత. ఒక మొబైల్ పోగొట్టుకోవడం చిన్న విషయం కాదు. అది వ్యక్తిగత, ఆర్థిక, భావోద్వేగ పరమైన విలువల్ని కలిగి ఉంటుంది. ప్రజలు తిరిగి తిరిగి స్టేషన్‌కు రావాల్సిన పరిస్థితులు లేకుండా వారి ఇంటి వద్దకే సేవ అందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.అని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ విధానాల ద్వారా మొబైల్స్‌ను వేగంగా గుర్తించి, పారదర్శకంగా యజమానులకు అందజేసే విధంగా ప్రత్యేక టీమ్‌లు నియమించబడ్డాయి. జిల్లా పోలీసుశాఖ భవిష్యత్తులో కూడా ఇలాంటి టెక్-బేస్ట్ సేవలను మరింత విస్తరించనున్నట్లు ఎస్పీ గారు వెల్లడించారు. ప్రభుత్వ సేవలను ప్రజల గడపదాకా తీసుకువెళ్తూ... ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ,అనంతపురం పోలీసుశాఖ మరోసారి ప్రజలకు చేరువైన శాఖగా నిలుస్తోంది.

**మిరపలో తెగులు నివారణకు**

## సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప పంటలో పలు రకాల తెగుళ్లు వ్యాప్తి చెందుతున్నాయని, వాటి నివారణకు అవసరమైన సమస్య రక్షణ చర్యలు చేబడితే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి తెలిపారు. బుధవారం నింబగల్లు గ్రామంలోని మిరప పంట పొలాలను జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త యుగంధర్, డివిజన్ ఉద్యాన అధికారిని యామినితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారిని మాట్లాడుతూ ప్రస్తుతం చల్లని వాతావరణంలో భూమిలో తేమశాతం అధికంగా ఉండడం వల్ల ఎండు తెగులు వస్తోందని, ఈ ఎండు తెగులు బ్యాక్టీరియా, శిలీంద్రం వలన వ్యాప్తి చెందుతుందని గుర్తు చేశారు. తెగులు నివారణకు 10 లీటర్ల నీటికి 30 గ్రా కాపర్ హ్యాక్సి క్లోరైడ్,10 గ్రా స్ట్రేప్టో సైక్లిన్ కలిపిన మిశ్రమాన్ని మొక్క మొదళ్ల తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు. వైరస్ తెగులలో జెమిని ఆకుముడత తెగులు ఎక్కువగా ఉన్నట్లు గమనించి, ఇది తెల్ల దోమ ద్వారా ఒక మొక్క నుంచి మరొక మొక్కకు వ్యాప్తి చెందుతుందని చెప్పారు. దీని నివారణకు ఫెరి ప్రాక్సిఫిన 1.5 ఎం ఎల్ లీటరు నీటికి లేదా పెన్ ప్రోఫాక్రిన్ 0.5 ఎం ఎల్ లీటరు నీటికి లేదంటే ఈ రెండింటి మిశ్రమాన్ని 1ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. బూడిద తెగుళ్ల నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా లేదా మైక్లో బ్యుటానిల్ 1 గ్రా లీటరు నీటికి కొమ్మ ఎండు, కాయ కుళ్ళు తెగుళ్ల నివారణకు లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. నల్ల తామర పురుగు వలన పూత ఎండిపోయి రాలిపోవడం, దిగుబడి తగ్గిపోవడం లాంటివి చోటు చేసుకుంటాయని, దీని నివారణకు రైతులు సామూహికంగా ఎకరానికి 20-30 నీలం లేదా పసుపు రంగు జిగురు అట్టలు పెట్టుకోవాలని తెలిపారు. వీటి నివారణకు స్పైరో టెట్రామెట్ (150%)ఓ డి 1.6 ఎం ఎల్ లేదా బ్రో ఫినలైడ్ 34 ఎం ఎల్ లేదా స్పై నాటోరామ్ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. నత్రజని ఎరువులు తగ్గించి వాడుకోవాలని, సూక్ష్మ దాతు మిశ్రమం లీటరు 5 గ్రా చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన నాయకులు కె. కళ్యాణ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

**శ్రీరామిరెడ్డి కార్మికులపై**

## రాజకీయ వేధింపులు ఆపాలి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్ రాయుడు డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు పట్టణంలో చేపట్టిన రిలే దీక్షలకు బుధవారం బి. హెచ్. రాయుడు సంఘీభావం తెలిపారు.ఆయన మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల పట్ల రాజకీయ వేధింపులకు పాల్పడడం, రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతంలో కార్మికుల చేత ఖాళీ బాండ్లపై బలవంతంగా సంతకాలు చేయించుకోవడం, కొందరు కార్మికులను విధుల నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్ అడపాల వెంకట్రావును తక్షణమే అరెస్ట్ చేసి, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకొని డిమాండ్ చేశారు.అలాగే వేతనాన్ని రూ. 18,500 నుంచి రూ. 11వేలకు తగ్గించాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కాంట్రాక్టర్ను నియమించిన సూపర్వైజర్లు కిరణ్, గౌతమ్ కార్మికులపై చేస్తున్న అజమాయిషీ, రాజకీయ వేధింపులు, తొలగింపులను వెంటనే ఆపాలని, కాంట్రాక్టర్ అడపాల వెంకట్రావుతో పాటు కిరణ్, గౌతమ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.హెచ్ రాయుడు హెచ్చరించారు.

## రూ.13లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం

**ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

**గ్రామాల అభివృద్ధి నా లక్ష్యం... ప్రజల రుణం తీర్చుకుంటా - ఎమ్మెల్యే**



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయల వ్యయంతో నూతన సిసి రోడ్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దడానికి, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, తదితర మౌలిక సదుపాయాల కోసం శ్రీకారం చుట్టారన్నారు. చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లు ప్రారంభించి, గ్రామాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు, కల్పించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి వెనక పడిందని, కనీస రహదారులు కూడా వేయలేకపోయినారని వైసీపీ ప్రభుత్వం పై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. గత ప్రభుత్వం వదిలేసిన రోడ్లను కూడా మేమే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉందని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఉన్నారు.

## ఉద్యోగ నియామకానికి దరఖాస్తు చేసుకోండి

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం పాఠశాల సహాయకులకు అర్హత కలిగిన వారు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లు తాత్కాలిక పద్ధతిలో నియామకం జరుగుతుందని బొమ్మనహాల్ మండల విద్యాధికారి మల్లికార్జున తెలిపారు. అమరావతి పాఠశాల సంచాలకులు ఆదేశాల మేరకు నియామకం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు బొమ్మనహాల్ విద్యాశాఖ కార్యాలయానికి ఈ నెల 5వ తేదీ లోపల అందజేయాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు దరఖాస్తు జత చేయాలన్నారు. నెలకు 12 వేల 500 జీతం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : తోటి బడి పిల్లలతో పాటు దివ్యాంగ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో తమ ప్రతిభ చాటాలని వజ్రకరూర్ ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. బుధ వారం స్థానిక ఉన్నత పాఠశాల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించగా ఎంఈఓ 2 తిమ్మప్ప పాల్గొన్నారు. అంతకుముందు బడి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతుల ప్రధానం చేశారు. భవిత కేంద్రంలో జరిగే పలు కార్యక్రమాల గురించి మండల విద్యాశాఖ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు సురేష్, ఐ ఈ డి రంగస్వామి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కౌశల్ పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలకు యలగల వంక విద్యార్థి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగల వంక జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి హెచ్. సందీప్ (9వ తరగతి) పోస్టర్ ప్రజెంటేషన్ థీమ్ వన్ కోసం జిల్లా స్థాయి కౌన్సిల్ 2025 ఆన్లైన్ పరీక్ష పోటీల్లో రెండో స్థానంలో నిలిచి డిసెంబర్ 27న తిరుపతిలో జరుగనున్న రాష్ట్రస్థాయి కౌశల్ 2025 పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రఘురాం తెలిపారు. ఒక మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిరాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు వెళ్లే విధంగా తర్ఫీదిచ్చిన భౌతిక రసాయన శాస్త్ర టీచర్ సూరిబాబును, ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు మరియు సహాయ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 27 తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, వనిజ, రజిని, సత్యనారాయణరెడ్డి, చిత్తప్ప, యు శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, గంగాధర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనవరి నుంచి రాష్ట్రంలో తిరిగే పలురైళ్ల వేళలు మార్పు...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాష్ట్రంమీదుగా వివిధ ప్రాంతాలమధ్య తిరిగే వందేభారత్ ఎక్స్ ప్రెస్ సహా, కొండవీడు,ప్రశాంతి,కుర్లా ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసుల వేళలను ప్రయాణీకుల సౌకర్యార్థం జనవరి 01 నుంచి సవరిస్తూ రైల్వేశాఖ ఆదేశాలు జారీచేసింది. **కొండవీడు ఎక్స్ ప్రెస్ తాజా వేళలు:** యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 17212 ఎక్స్ ప్రెస్ జనవరి 01 నుంచి యశ్వంతపూర్ లో మధ్యాహ్నం 12:45 గంటలకు బయలుదేరి యలహంక 01:05/07, హిందూపురం 02:10/12, పెనుకొండ 02:40/41, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 03:01/03, ధర్మవరం 03:55/04:00, అనంతపురం 04:33/35, గుత్తి 05:28/30, డోన్ 06:28/30, బేతంచెర్ల 07:03/05, నంద్యాల రాత్రి 08:00/05, గిద్దలూరు 08:59/09:00, కంబం 09:29/30, మార్కాపురం 09:59/10:00, దొనకొండ 10:24/25, నరసరావుపేట అర్ధరాత్రి 12:24/25, గుంటూరు 01:00/05,విజయవాడ 02:50/03:00, గుడివాడ 03:48/50, మచిలీపట్నంకు తెల్లవారు జామున 05:15 గంటలకు చేరుకుంటుంది.

**కుర్లా ఎక్స్ ప్రెస్ తాజా వేళలు:** ముంబై లోకమాణ్య తిలక్ టెర్మినస్ నుంచి కోయంబత్తూరు వెళ్ళే నంబర్ 11013 కుర్లా ఎక్స్ ప్రెస్ జనవరి 01 నుంచి ధర్మవరం–బెంగళూరు మధ్య రైలు వేళలను సవరించారు. ఈరైలు ధర్మవరం నుంచి మధ్యాహ్నం 03:45/50 గంటలకు బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) సాయంత్రం 04:30/32, హిందూపురం 05:23/25, గౌరిబిదనూరు 05:48/50, బెంగళూరు కంటోన్మెంట్ 07:19/20, బెంగళూరు సిటీకు రాత్రి 09:15/50 గంటలకు బయలు దేరుతుంది.

**ప్రశాంతి ఎక్స్ ప్రెస్ తాజా వేళలు:** బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్ళే నంబర్ 18464 ప్రశాంతి ఎక్స్ ప్రెస్ కు సంబంధించి జనవరి 01 నుంచి వేళలను సైతం సవరించారు. ఈరైలు బెంగళూరు నుంచి మధ్యాహ్నం 01:40 గంటలకు బయలుదేరి బెంగళూరు కంటోన్మెంట్ 01:50/52, యలహంక 02:19/21, గౌరిబిదనూరు 03:08/09, హిందూపురం 03:27/28, పెనుకొండ 03:57/58, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 04:16/18, ధర్మవరం 05:55/06:00, అనంతపురం 06:28/30, గుత్తి 07:23/25, గుంతకల్లు రాత్రి 08:05/10,డోన్ 09:00/05, నంద్యాల 10:55/11:00 గంటలకు బయలుదేరుతుంది. ఈరైలు సర్వీసులకు గిద్దలూరు, భువనేశ్వర్ మధ్య వేళల్లో ఎలాంటి మార్పులు లేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

## తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలై ప్రత్యేక రైళు

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైవెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రయాణీకుల డిమాండ్ ను బట్టి ఎప్పటికప్పుడు ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతుంది. సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07117 రైలు ఈనెల 13న శనివారం సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07118 రైలు ఈనెల 15న సోమవారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. అలాగే చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07121 రైలు ఈనెల 20న శనివారం, కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07122 రైలు ఈనెల 22న సోమవారం, నాందేడ్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07123 రైలు ఈనెల 24న బుధవారం,కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07124 ప్రత్యేక రైలు ఈనెల 26న శుక్రవారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగురాష్ట్రాలతోపాటు, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## మోడల్స్, ట్రయిల్ ఫార్మర్స్‌కు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి క్లస్టర్ శిర్పి గ్రామంలో ఈశ్వరి దేవి సస్యమిత్ర గ్రూప్ సభ్యుడు బసవరాజ్ రైతు పొలంలో "మోడల్స్ మరియు ట్రయిల్ ఫార్మర్స్" ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎఫ్ ఎకాలజీ అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్ర రెడ్డి, సీబీఓ కోఆర్డినేటర్ భాస్కర్ బాబు, ఎంటీఎల్ భవాని, ఎస్టీఒ సునీత, సీఈవో హరీష్, రైతు బసవరాజు పాల్గొని వీరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులు, అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వలన ఉపయోగాలు గురించి క్లుప్తంగా వివరించి. అలాగే రసాయనాలు వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి తెలిపారు. రైతు బసవరాజు మాట్లాడుతూ నాకున్న 5 ఎకరాల భూమిలో ఎటువంటి పురుగు మందులు వాడకుండా పూర్తిస్థాయి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నానని, నేను ఇలా పాటించడం వల్ల మా భూమి సారవంతంగా ఉందినీ, తక్కువ పెట్టుబడులో ఎక్కువ ఆదాయం తీసుకుంటున్నానని, నేను 25 సెంట్లు భూమిలో ఏటీఎం మోడల్ ప్లాట్ మరియు మూడు ఎకరాల భూమిలో పలు రకాల పంటలు వేసుకోవడం జరిగిందని, ఏ ఎఫ్ ఏకాలజీ సంస్థ ద్వారా నేను రకరకాల ఆకుకూరలు, కాయగూరలు పండిస్తున్నానని, పండించిన పంటను బెంగళూరు" భూమి ఆర్గానిక్ షాప్" వారు టమాటా కేజీ రూ.40లు, పచ్చిమిర్చికేజీ రూ.60లు మునగ కేజీ 60రూపాయలు కొనడం జరుగుతుందని రైతు తెలిపారు. ఏటీఎం మోడల్స్ ప్లాట్స్ వేసుకోవడం వలన ఉపయోగాలు మరియు చుట్టూ అంతర్ పంటలు, సరిహద్దు పంటలు వేసుకోవడం వలన ఉపయోగాలు గురించి తెలిపి, అలాగే జీవామృతం తయారు చేసి చూపించడం, తయారుచేసిన జీవామృతం పంటకు స్ప్రే చేయించి చూపించి, రైతులకు ఉపయోగాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పొలాలను పరిశీలించిన డిహెచ్ఓ ఉమాదేవి



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పాల్తూరు గ్రామంలో రైతులు సాగుచేసిన మిరప పంట పొలాలను జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి సందర్శించి పంటలో తెగుళ్ల నివారణకు అవసరమైన సలహాలు సూచనలను ఇచ్చారు. బుధవారం కెవికె శాస్త్రవేత్త యుగంధర్, డివిజన్ ఉద్యాన అధికారిని యామిని, ఏవో హెచ్. పెన్నయ్యతో కలిసి ఉద్యాన అధికారిని ఉమాదేవి క్షేత్రస్థాయిలో మిరప పంట పొలాలను పరిశీలించారు. మిరప పంటలో తెగుళ్ల నివారణకు అవసరమైన సలహాలు, సూచనల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కాలువ నీరు సాళ్లలో పారడం వల్ల మొక్క నుంచి మరో మొక్కకు తెగులు వ్యాపిస్తుందని గుర్తు చేశారు. పారం పాండ్స్ తవ్వించుకొని డ్రిప్పు సదుపాయంతో పంట సాగు చేస్తే ఎండు తెగులు ఉధృతిని తగ్గించుకోవచ్చని చెప్పారు. బ్యాక్టీరియా వ్యాధులు వచ్చినట్లయితే కాపర్ ఆక్సిడెంట్ క్లోరైడ్ 3గ్రా లీటర్ నీటికి కలుపుకొని మొక్కల మొదలలో పిచికారి చేసినట్లయితే వ్యాధుల ఉధృతి తగ్గుతుందని గుర్తు చేశారు. అనంతరం రైతనా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఉండబండ రైతు సేవా కేంద్రంలో ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఉద్యాన అధికారులు వీక్షించారు. రైతులకు మిరప సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు చిక్కన్న, కుల్లాయి నాయక్, మీనాక్షి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## "రైతన్న మీకోసం" కార్యక్రమం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "రైతన్న మీకోసం" కార్యక్రమం బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్ర కార్యాలయములొ ప్రత్యేక శిబిరంబుధవారం నిర్వహించబడింది. ఈ శిబిరంలో వ్యవసాయ శాఖతో పాటు రైతు లు పాల్గొన్నారు.కార్యక్రమం లో భాగంగా పంటల నిర్వహణ, ఎరువుల సరైన వినియోగం, పురుగుమందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్ష, ప్రభుత్వ పథకాల అవగాహన వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. అంతేకాకుండా అధికారులు రైతుల సందేహాలను ప్రత్యక్షంగా విని సమాధానాలు ఇచ్చారు. ప్రత్యేకంగా పీఎం కిసాన్, అన్నదాత సుకీభవ, మైక్రో న్యూట్రియంట్ సబ్సిడీ, ఫామ్ మెకనైజేషన్, పశు బీమా, పాల ఉత్పత్తి పెంపు చర్యలు వంటి పథకాలపై స్పష్టమైన సూచ నలు ఇచ్చారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రవి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడం, సమయానుకూలంగా ఎరువు లు/పురుగుమందులు వినియోగించడం, పంటల రక్షణ చర్యలను ముందుగా చేపట్టడం వల్ల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున "రైతన్న మీకోసం" సమావేశాలు ప్రతి రైతు సేవ కేంద్రంలో గ్రామాల వారీగా కొనసాగుతాయని అధికారులు సమాచారం అందించారు.

## మెప్మాలో నిండుకున్న నిర్లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ విధంగా చెప్పి ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని చెప్పిన ఫలితం లేకుండా పోతుంది. ఈ పథకం గురించి కనీస అవగాహన కూడా లేకుండా మెప్మాలో అనేకమంది సిబ్బంది ఉన్నారు. ఈ పథకము వీరికి అప్పచెప్పి రెండు నెలలపైన అయినప్పటికీ ఇంతవరకు కేవలం 80 మందివి మాత్రమే దరఖాస్తులు తీసుకున్నట్లు, అందులో కేవలం 20 మందికి మాత్రమే మంజూరు చేసినట్లు మిగతా 60 మందికి ఇంకా ప్రాసెస్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దాంతోపాటుగా గత కొన్ని నెలల కిందట ప్రధానమంత్రి చిరు సహాయ నిధి అనే పథకం కింద అనేకమందికి కొంత నగదు వచ్చింది. అయితే దీని గురించి తోపుడుబండ్ల వ్యాపారులు, చిన్నచిన్న వ్యాపారులకు ఈ పథకాన్ని తెలియజేసి వారికి అందజేయాలని ప్రభుత్వం చెప్పింది. అయితే ఆ పథకంలో అధికారులు చేతివాటం చూపించి దాన్ని అవకతవకులు చేసినట్లు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై పూర్తి సమాచారంతో రాబోయే కథనంలో పాఠకుల ముందుకు.. ఈ విషయంపై టిపిఆర్ఓ మోహన్ ను వివరణ కోరగా అధికారుల సమయపాలన పాటించడంపై వారికి తెలియజేస్తామని, పీఎం చిరు సహాయ నిధి పథకానికి సంబంధించి నాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి



పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్, తాసిల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దాసా నాయక్, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణస్వామి, డీలర్ తమ్మేపల్లి గోపాల్, తమ్మేపల్లి జయరాం, చన్న వీర, పరంధామయ్య, నాగయ్య, మా కాశి వెంకటేశులు, మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి, ఆనంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు, ఏడిఏ పద్మజ, ఏవో కృష్ణ కిషోర్ రెడ్డి, బంక్ పరమేశ్వర, పోలీసులు కృష్ణారెడ్డి, గంగన్న, మళ్ళికేతి మర్రిస్వామి, సిద్దాపురం రాజశేఖర్ పాల్గొన్నారు.

## సిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీ ఎరువుల లైసెన్స్ రద్దుకు ప్రతిపాదనలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యూరియా పంపిణీలో అవకతవకలకు పాల్పడినట్లు సంజాయిషిలో ఒప్పుకున్న.. నగరంలోని హోల్ సెల్ డీలర్ సిరిగిప్ప ఆగ్రో ఏజెన్సీకు ఎరువుల లైసెన్స్ రద్దు కోసం జిల్లా వ్యవసాయ అధికారికి ప్రతిపాదనలు పంపినట్లు రేక్ ఆఫీసర్ జిఎం అల్తాఫ్ అలీఖాన్ బుధవారం తెలిపారు. యూరియా కంపెనలు అక్రమాలపై సిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీకు వివరణ కోరుతూ లేఖ రాశామని.. వారు వివరణ మేరకే ఈ చర్యలకు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎర్రగుడి గ్రామంలో ఎస్సీ కాలనీలో తీరిన కరెంటు సమస్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామం లో గత పది సంవత్సరాలుగా ఎస్సీ కాలనీకి సిమెంట్ రోడ్డు, కరెంటు సమస్య ఉండేదని ఈ సమస్యను స్థానిక ఎస్సీలు టిడిపి నాయకులు, పయ్యావుల సోదరులు శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకుపోయి, సమస్య తెలిపి వెంటనే 12 లక్షలు రూపాయలు మంజూరు చేయించు కుని సిమెంట్ రోడ్డు మరియు బుధవారం లక్షల విలువ చేసే కరెంటు సమస్య తీర్చడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు దబ్బర లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 303 to 304/NCAP/General Funds/ 2025-26/TO |
| 2. | Scope of Work | Providing of CC Roads and Paver blockes and Central Lighting and providing Tractors with Trilors on hire basis in various places in the town. |
| 3. | Number of works | **2 Nos** |
| 4. | Estimate Cost | **Rs. 4.75 to 74.00 Lakhs** |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https:// tender.apeprocurement.gov.in

**Commissioner**
**Municipal Corporation**
**ANANTAPURAMU.**

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న హంపి పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామీజీ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ బుధవారం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం జరుగు హనుమంత వ్రత దత్త జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని బెల్గోన స్వాములు వారు ఆహ్వానం మేరకు కసాపురం కి విచ్చేసినటువంటి హంపీ పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి మహా స్వామీజీ రాకతో ఆలయ అర్చక బృందంవారు స్వామి వారి దర్శనం ఏర్పాటు చేశారు. తదుపరి ఆలయ అధికారులకు అర్చక బృందానికి భక్తులకు అనుగ్రహ భాషణం ఆశీర్వాదములు అందించారు. స్వామీజీ వెంట బెల్గోనా స్వాములు రామ్నాథ్ శాస్త్రి, వేణు గోపాల శాస్త్రి , శివశంకర్ శాస్త్రి , హంపీ స్వామీజీ శిష్య బృందం మంజుల వెంకటేష్ ,ప్రదీప్ ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబును కలిసిన రూరల్ సీఐ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన గణేష్ బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ శాంతిభద్రతల విషయం లో ఎక్కడా రాజీ పడకుండా పనిచేయాలని సీఐకి సూచించారు.

## మీ భద్రతే మా లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

తాజాగా విద్యుత్ చార్జీలు కూడా పెంచబోమని ముఖ్యమంత్రి ప్రకటించడం శుభ పరిణామం అని ప్రజల హర్షతి రేఖల నడుమ మంత్రి కేశవ్ అన్నారు. రైతులు వ్యవసాయం చేసే సందర్భంలో విద్యుత్ ప్రమాదాలకు గురి కావడం తనను ఎంతో కలచివేసిందని, ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ తరపున ఇలాంటి వినూత్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామమన్నారు. విస్తృత స్థాయిలో మొబైల్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి కేశవ్ పిలుపునిచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున విద్యుత్ శాఖకు అందుతున్న సహకారం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది అన్నారు. తాను మంత్రి అయినప్పటికీ కూలీగా పని చేస్తారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్న మాటలు తనకు ఎంతో స్ఫూర్తిని కలిగించాయన్నారు. తను కూడా అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు విద్యుత్ శాఖ సిబ్బందికి నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగిన సందర్భంలో విద్యుత్ శాఖ అధికారులు కూడా తాము కూడా ఎంతో బాధపడతామని, అలాంటి ప్రమాదాలను నివారించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించేందుకే ఈ మొబైల్ వాహనాన్ని రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీ టీఎస్ విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరి, వారి సిబ్బంది, డి ఈ రమేష్, డి ఈ రామకృష్ణ, డి ఈ రవిశంకర్, ఎస్ ఏ ఓ రవికుమార్ , ఏవో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రతి రంగంలో ప్రోత్సహించడం సమాజ బాధ్యత : ఎమ్మెల్యే

తాడిపత్రి, మేజర్ న్యూస్: దివ్యాంగులను ప్రతి రంగంలో ప్రోత్సహించడం



సమాజం మొత్తం బాధ్యత వహించాలని ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జేసీ నివాసంలో బుధవారం జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వికలాంగులతో కలిసి కేక్ కటింగ్ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్య పరిష్కారానికి ప్రతినిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డితో చరవాణి ద్వారా వీడియో కాల్ మాట్లాడగా వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎల్లప్పుడూ జెసి కుటుంబం అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, కుటమి నాయకుడు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతులు..

# అద్భుతంగా రాణిస్తున్నారు

**- అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సకలాంగులతో సమానంగా... ఎందులోనూ తీసిపోకుండా.. విభిన్న ప్రతిభావంతులు కూడా అన్ని రంగాల్లో విశేష ప్రతిభ, నైపుణ్యాలతో రాణిస్తున్నారని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ కొనియాడారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవంను బుధవారం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో నీ రూస హాలులో.. జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి అర్చన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ హాజరై మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు.. ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా... ధైర్యంగా జీవించాలని... ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రోత్సాకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా న్యాయ సేవా సదన్ సెక్రటరీ రాజశేఖర్ జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ వికలాంగులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విభిన్న ప్రతిభా వంతులకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టరేట్



ఆవరణలో ఏర్పాటు చేసి.. విభిన్న ప్రతిభవంతుల సమస్యలపై శాఖ జి. అర్చన ను నియమించారని తెలిపారు. ఇటీవల జరిగిన మహిళ విభిన్న ప్రతిభావంతుల అండర్ 20 ప్రపంచ కప్ లు ఉమ్మడి జిల్లాకు చెందిన దీపిక కుమారి ఆధ్వర్యంలో సాధించి... జిల్లాకు గర్వ కారణమని తెలిపారు. దివ్యాంగ సంఘాల నాయకులు మాట్లాడుతూ దివ్యాంగులకు రావాల్సిన రిజర్వేషన్లను .. పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్ లు, ఆటల పోటీల గెలుపొందిన దివ్యాంగ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమం లో డిఆర్ డి పి పిడి శైలజ, ఐసి డిఎస్ పిడి అరుణ కుమారి, మెప్మా పిడి జ్యోతి, ఆర్ డిటి డైరెక్టర్ రఫీ, సీనియర్ న్యాయవాది హరి కుమార్ , రాస్, ట్రెడ్ స్కూల్స్ నిర్వాహకులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం... అధ్వాన్నం

**అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ అధ్వాన్నం**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**చోద్యం చూస్తున్న వైనం**

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్యం అధ్వన్నంగా తయారైంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం అంతా ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వాన్నంగా తయారైంది. ప్రధానంగా బయోటి నుంచి తెచ్చుకున్న ఆహారం తినేందుకు వీలు లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ ఇలా అన్నాన్ని పడేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాస్త చెత్తకుప్పకు నిదర్శనంగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో గత కొద్దిరోజుల నుంచి జరుగుతున్న వ్యవహారం తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం వాటిపై చర్యలు



చేపట్టాల్సి ఉండగా వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం అంతా ఎక్కడ చూసినా చెత్తాచెదారం నిండిపోయి రోగులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయాలలో కూడా ఎక్కడ చూసినా చెత్త నిండిపోవడంతో రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన పరిశీలించాల్సిన సిబ్బంది అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న నూతన కాంట్రాక్టర్ కొత్త సమస్యలతో సతమతమవుతూ ఆసుపత్రిలోని పరిశుద్ధాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### కసాపురం దేవాలయ అభివృద్ధి కోసం

# నిరంతరం కృషి చేస్తా..

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలోని ఆంజనేయ దేవాలయం అభివృద్ధిలో భాగంగా వివిధ భూమి పూజ కార్యక్రమాలకు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి ముందుగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరులు శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దేవాలయం దేవాలయం అభివృద్ధి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలు, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో నా వంతు సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. గుంతకల్లు నియోజకవర్గంలో కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారు వెలిశారు, ఈ దేవాలయం ఒక పుణ్యక్షేత్రంగా ఉన్నది కావున ఇక్కడికి వచ్చే భక్తాదులందరు ఎటువంటి ఇబ్బంది పడకూడదని ఇక్కడికి వచ్చే భక్తాదులందరకు సౌకర్యంగా ఉండాలని ఉద్దేశంతోనే కసాపురం దేవస్థానాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయబాబు, ఏఈఓ వెంకటేశ్వరుడు, ఆలయ ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది, కసాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ సౌత్ జోన్ పోటీలకు శ్రీవాణి కాలేజీ విద్యార్థి రోషన్ ఎంపిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 10 నుండి చెన్నైలో జరిగే సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి రోషన్ ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు, లక్ష్మీలు బుధవారం తెలియజేశారు. ఇటీవల జరిగిన ఎస్కే యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ లో రోషన్ అద్భుత ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థి రోషన్ ను కళాశాల ప్రిన్సిపల్ కేహెచ్ వనజమ్మ, వైస్ ప్రిన్సిపల్ సుధీర్ రెడ్డి లు అభినందించారు.

## తాడిపత్రి తహసీల్దార్‌గా సచిన్ రహర్

**- ఏఎస్పీని మర్యాదపూర్వం కలిసిన తహసీల్దార్**




తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి తహసీల్దార్ గా ఐ.ఏ.ఎస్ అధికారి సచిన్ రహర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పట్టణం లోని ఎస్. డి. పి.ఓ కార్యాలయం లో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.సచిన్ రహర్ 2024 బ్యాచ్ లో ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు.ఈయన తాడిపత్రి మండల తహసీల్దార్ గా నెల రోజు ల పాటు విధులు నిర్వహించనున్నారు.



## మూల మృత్తిక బృందావన ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే

### మంత్రాలయ పీఠాధిపతులు రాక..

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని దొడగట్ట రోడ్డు లో నూతనంగా నిర్మించిన మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి మూల మృత్తికా బృందావన ప్రతిష్ట కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పాల్గొని మంత్రాలయం పీఠాధిపతులు పరమ పూజ్య 1008 శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థవారి దీవెనలు తీసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యాలయం లో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసిన పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రజావేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబును పోస్టల్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ కోనేటి అమర్నాథ్, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ ఎడ్యుకేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రామ్మోహన్ రెడ్డి, పోస్ట్మాస్టర్ పద్మావతి వారి సిబ్బంది ఎమ్మెల్యేను కలిశారు.. అయోధ్య రామ మందిరానికి సంబంధించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం పోస్టల్ ఉద్యోగులు ఎమ్మెల్యేకు అయోధ్య రాముని పుస్తకాన్ని బహుకరించారు.

## జి ఎస్ డబ్ల్యూ ఎస్ గా బాధ్యతలు స్వీకరణ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండల జిఎస్డబ్ల్యూఎస్ అధికారిగా మసీఉల్లా బుధవారం బాధ్య తలు స్వీకరించారు. మర్యాదపూర్వకంగా ఎంపీపీ రమణ రెడ్డి ని కలిసారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. నూతన జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి మసిఉల్లాకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీని కలిసిన వారిలో ఎంపీడీవో అశోక్ రెడ్డి, తదితర సిబ్బందులున్నారు.

## కరాటే లో బ్లాక్ బెల్ట్ .. గోల్డ్ మెడల్ సాధించిన టి . డి.యక్షిత్

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన యక్షిత్ అరుదైన ఘనత సాధించారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన చిన్న పిల్లాడు గోల్డ్ మెడల్ సాధించి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించారు.ఈ సందర్భంగా బుధవారం పెనుకొండ లోని మంత్రి కార్యాలయంలో మంత్రి సవిత యక్షిత్ ను సన్మానించారు. అదే విధంగా యక్షిత్ కోచ్ ను,తన తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు.




# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత
- 48 మంది లబ్ధిదారులకు 20 లక్షల 19,339 రూపాయల చెక్కులని అందజేసిన మంత్రి సవిత




**పెనుకొండ, మేజర్ న్యూస్:** పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 48 చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ చెక్కులు అందజేశారు. పెనుకొండ మండ లంలో కురుబ వాండ్లపల్లి శాంతి నాయుడు 31,270, మావటూరుతులసమ్మ 70,392, నాగులూరు మహ మ్మద్ 22,600, అడడాకులపల్లి రామకృష్ణ నాయక్ 85,440,గుట్టూరు ఇందు 53,734, కురుబవాండ్ల పల్లి పార్వతి 35,000 సోమందేపల్లి మండలానికి చెందిన సుద్దకుంటపల్లి అది నారాయణప్ప 51,098, కేతగా నిచేరువు నవిత 41,934, సుద్ద కుంటపల్లి సుబ్బమ్మ 23,400,ఆనందపురం యశోద 41,112,జూలకుంట హను మయ్య 36,783,జూలకుంటనారాయణ 20,000, సోమందేపల్లి నిర్మలమ్మ 20,000, బ్రహ్మణపల్లి దాదపీర్ 54,084, మాగే చెరువు ఉమాదేవి 20,000,రూకలపల్లి జ్యోతి 46,942లు అందజేశారు.గోరంట్ల మండలానికి చెందిన బూదీలవాండ్లపల్లి, నారాయణస్వామి 58,671, బి.కొత్తపల్లి తండా శాంతి 30,028, రెడ్డి చెరువు కట్ట తలారి నరసింహప్ప 21,883, గోరంట్ల వడ్డీ రంగమ్మ 31,084, గోరంట్ల బొబ్బిలి హేమ సుందర్ 143,255, కమ్మవారిపల్లి గొల్ల వర్షిని 20,395, మల్లాపల్లి ప్రసన్న 50,000, గోరంట్ల అబీద 42,506, గోరంట్ల మంగళ పద్మనాభం 75,796, గంగంపల్లి బాబ్జీ నాయక్ 25,530, గంగంపల్లితాండ కృష్ణనాయక్ 25,000చెక్కులు అందజే శారు. పరిగి మండలా నికి చెందిన పెదరెడ్డి పల్లి నరసింహ రెడ్డి 30,000,శాసనకోట అజయ్ కుమార్ 41'715, మోదా పవిత్ర 25,574, పరిగి లావణ్య 66,446, చిన్నపల్లి సుహాస్ 25,932, పరిగి ఆడివమ్మ 35,914, ఊటుకూరు చెన్న కృష్ణారెడ్డి 53,734, ఊటుకూరు శ్రీధర్ 38,306, శాసనకోట మంజుల 51,309, విట్టపల్లి జయరాజు 45,84, విట్టపల్లి తన్వీ 20,000, పెదరెడ్డిపల్లి నరసిం హారెడ్డి 71,051, సీతారామపురం రామచంద్రప్ప24,746, పరిగి అచ్చేప్ప 66,717 చొప్పున అందజేశారు.రొద్దం మండలంలో చెరుకూరు గౌరమ్మ 30,028,రెడ్డిపల్లి ముత్యాలమ్మ 33,147, సానిపల్లి గాయత్రి 32,000,రొద్దం నంజమ్మ 62,000, పెద మంతురు ఉమక్క 20,000,నల్లూరు తలారి రేఖ 46,942 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## నా భర్త ఆచూకీని తెలపండి

- మూడు నెలలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు
- బాధిత మహిళ బొగ్గుల మంజుల ఆవేదన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మూడు నెలలుగా కనిపించకుండా పోయిన తన భర్త ఆచూకీ తెలపాలని పోలీసులను ఆశ్రయించిన తనకు న్యాయం జరగడం లేదని అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం సంజీవపురం గ్రామానికి చెందిన బొగ్గు మంజుల ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా జిల్లా ఎస్పీని మూడుసార్లు కలిసి వినతి పత్రం అందజేసిన మండల ఎస్సై, సిఐ లను కలిసినప్పటికీ తన భర్త బొగ్గు భాస్కర్ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. బుధవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ గార్లదిన్నె మండలంలో సంజీవపురం గ్రామంలో తన భర్త ఆటో డ్రైవర్ గా సాఫీగా సాగుతున్న తమ కుటుంబంలోకి బోయ నారాయణమ్మ ఆమె తల్లిదండ్రులు నాగలక్ష్మి రవీలు జోక్యంతో తన భర్తను మాయ మాటలు చెప్పి అపహరించుకుపోయారని తెలిపారు. మూడు నెలలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ వందలసార్లు తిరిగినప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని, పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కాల్ డేటా ఆధారంగా పరారీలో ఉన్న నారాయణమ్మ భాస్కర్ ల వివరాలు బహిర్గతమైనప్పటికీ బోయ నాగలక్ష్మి రవి లపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు పిలిచిన ప్రతిసారి స్టేషన్కు వెళ్ళగా తీవ్ర నిర్లక్ష్య పదజాలంతో దూషిస్తూ హేళన చేస్తున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా ఎస్పీ స్వయంగా ఆదేశించినప్పటికీ పోలీసుల తీరులో మార్పు రాలేదని మూడు నెలలు పూర్తి కావచ్చినప్పటికీ ఇప్పటికీ బొగ్గు భాస్కర్ నారాయణముల వివరాలు కాల్ డేటా ఆధారంగా తెలిసినప్పటికీ కూడా చర్యలు తీసుకోకుండా ఉపేక్షిస్తున్నారని ఆమె ఆరోపించారు. జరిగిన సంఘటనపై న్యాయపోరాటం చేసేందుకు నిందితులైన బోయ నాగలక్ష్మి రవి లపై కోర్టులో ప్రైవేట్ క్రిమినల్ కేసు దాఖలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు, ఇప్పటికైనా పోలీసులు తన భర్త ఆచూకీ కనుగొని తనకు అప్పజెప్పాలని అత్తమామలు బొగ్గు కృష్ణవేణి బొగ్గు ఆంజనేయులు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సర్వే సరిహద్దుల నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లాలో భూముల సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో భూమి సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు అందిన ఎఫ్ లైన్ దరఖాస్తుల పరిష్కారం పై మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసంలో సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు 175 దరఖాస్తులు అందాయని, వాటిలో కొన్ని ఆమోదించగా, నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరించడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని ఎస్ఎల్ఏ పరిధిలోపు పరిష్కరించాలని సూచించారు. సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కాల పరిమితిలోగా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతగా వేగంగా పరిష్కరించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటి గురించి సంబంధిత దరఖాస్తుదారులకు విపులంగా వివరించి చెప్పాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సర్వీస్ డెలివరీని అత్యంత నాణ్యత ప్రమాణాలతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్ల పరిధిలో లేని ఏవేని సమస్యలు ఎదురైనప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం పొందాలని సూచించారు. దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సర్వే శాఖ ఏడి విజయశాంతి, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు పాల్గొన్నారు.

# నేలకోట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**మంత్రి సత్య కుమార్ ఆశీస్సులతో 225 మందికి ఆరోగ్య సేవలు నేలకోటలో వైదేహి హాస్పిటల్, సంస్కృతి సేవా సమితి సంయుక్త వైద్య శిబిరం.**



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్, మండల పరిధిలోని నేలకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మరియు బెంగళూరు వైట్‌ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం విజయవంతంగా నిర్వహించారు. మొత్తం 225ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ నిపుణ వైద్యుల ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు-ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. తదితర విభాగాలకు చెందిన వైద్య సేవలు అందించడమే కాకుండాఈ సీజీ, బీపీ, అనేక పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి కుటుంబానికి మౌలిక హక్కు. వైద్య సేవలు ఖరీదవుతున్న ఈ కాలంలో అటువంటి కుటుంబాలకు సేవలను వారి వద్దకే తీసుకెళ్లాలన్న ఆలోచనతోనే నేలకోట గ్రామంలో ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే, ఈ శిబిరంలో చికిత్స అవసరమయ్యే రోగులకు డా.ఎన్.టి.ఆర్. ఆరోగ్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు, వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని హరీష్ బాబు వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి వైద్య శిబిరాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివమ్మ, ఎం.ఎల్.హెచ్ పి పుష్పలత, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్లు, వైదేహి హాస్పిటల్ లోకేష్ భరణి బృందం, సచివాలయ సిబ్బంది, బీజేపీ మండల అధ్యక్షులు చంద్ర, నేలకోట రాము, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, నేలకోట తండా నంద నాయక్ ,చంద్ర నాయక్,అంగజాల రాజు, దర్శనముల ధనుంజయ, అదెప్ప, భక్తవత్సలా నాయుడు, నడిమిగడపల్లి నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి పారా ఒలింపిక్స్‌కు ఎంపికైన దివ్యాంగ విద్యార్థులు..

**విద్యార్థులను అభినందించిన ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారులు**



రామగిరి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా రామగిరి మండలం నుండి జోనల్ స్థాయి పారా ఒలంపిక్స్ కు ఏడు మంది దివ్యాంగ విద్యార్థులు ఎంపికైనట్లు రాధా, రేణుక ,రవికుమార్ తెలిపారు. జోనల్ స్థాయికి ఎంపికైన దివ్యాంగ విద్యార్థులను బుధవారం రామగిరి మండల ఎంపీడీవో గంగావతి మండల విద్యాశాఖ అధికారులు వెంకట ప్రకాష్ శ్రీనివాసులు అభినందించారు. మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. జోనల్ స్థాయికి ఎంపికైన వారు అండర్ 19 400 మీటర్స్ బాలికల విభాగం పరుగు పందెం నుండి జోష్న ప్రభుత్వ జూనియర్ కళాశాలఅండర్ -17, 100 మీటర్స్ బాలుర విభాగం నిఖిల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరు,అండర్ - 17 400 మీటర్స్ బాలికల విభాగం పరుగు పందెం నుండి బి అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరు,అండర్ - 17 1500 మీటర్స్ బాలికల విభాగం నుండి అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరు,అండర్ - 17 బాలికల విభాగం లాంగ్ జంప్ నుండి బి బిందు శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలేపల్లి, అండర్ - 19 షాట్ పుట్ బాలికలు విభాగం నుండి ఏ. అంకిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామగిరి, అండర్ -17 షాట్ పుట్ బాలికలు విభాగం నుండి .బి అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరు నుంచి ఎంపిక అయినట్లు తెలిపారు.

# వ్యవస్థలను అడ్డుపెట్టుకొని బిజెపి దేశాన్ని నాశనం చేస్తోంది

**- రాహుల్ గాంధీ అండతో దేశాన్ని కాపాడుకుందాం**
**- కాంగ్రెస్ నాయకులు పరమేష్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: వ్యవస్థలను భయభ్రాం తులకు గురిచేస్తూ వారి ఆధారంగా అటు ప్రతిపక్షాలను ఇటు దేశాన్ని బిజెపి ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హెరాల్డ్ విషయంలో సోనియా గాంధీ మరియు రాహు ల్ గాంధీకి ఈడీ నోటీసులు పంపడం.. వ్యవస్థలను వాడడంలోను నాశనం చేయడంలోనూ బీజేపీ దిట్టగా మారిందన్నారు. దేశంలో బిజెపి గెలిచి దాదాపు 12సంవత్సరాలు అయినా చెప్పుకోవడానికి అభివృద్ధి లేక కేవలం ప్రజల పన్నులతో మితిమిరిన అప్పులతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేశారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎదురు దాడిని తట్టుకోలేక సమాధానం చెప్పలేక.. నీళ్లు నమిలే పరిస్థితి బీజేపీలో ఏర్ప డిందన్నారు. 2019-2024వరకు అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు తగ్గినా మనకు పెట్రోల్, డిసల్ ఎందుకు రేటు పెరుగుతుంది తద్వారా ప్రభుత్వానికి 26.74 లక్షలకోట్ల ఆదా యం వస్తోంది.. డిసల్ పై జీఎస్టీ ద్వార31. 25లక్షలకోట్ల ఆదాయం సమకూరిందన్నారు. మొత్తం 58లక్షలకోట్ల అదనపు ఆదాయం వచ్చిందనీ ఇందులో వారు ఖర్చులు చేసింది మాత్రం గత ప్రభుత్వంలో చేసిన పెట్రోల్ బాండ్లకు-1.03లక్షల కోట్లు, ఉచిత వ్యాక్సిన్ 36500కోట్లు, గరీబ్ అహర్ యోజన్ 4.6లక్షల కోట్లు.. మొత్తం 6లక్షల కోట్లు మరి మిగిలిన 52లక్షల కోట్లు ఏమయ్యాయో ఆ దేవుని కేరుకన్నారు. దేశ ప్రజలు ఇప్పటికైనా మేలుకొని రాహుల్ గాంధీ కి అండగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వానవోలులో రైతన్నా మీ కోసం కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం, ఈ డబ్ల్యూ యస్, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు - గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలక్రిష్ణ చౌదరి అధ్వర్యంలో గోరంట్ల మండలం వానవోలు పంచాయతీల పరిధిలోని శివాలయం సన్నిధిలో రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కమలాబాయి కదిరి వ్యవసాయ పరిశోధనా శాఖ కిరణ్ కుమార్, గోరంట్ల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్ నాయక్ జీనవాండ్లపల్లి నరేష్ శ్రీధర్, ఉత్తమ రెడ్డి జనసేన పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ సంతోష్ హాజరయ్యారు.

# బత్తలపల్లిలో రైతులకు ఉలవ విత్తనాల పంపిణీ



బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బత్తలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ పల్లపోతుల శ్రీరాములు హాజరయ్యారు. అనంతరం వారు రైతులకు ఉలవ విత్తనాలను అందజేస్తూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి రామాంజినేయులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు హై స్కూల్ నందు గల భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రధాన అతిథులుగా హాజరైన ఎంపీడీవో వెంకట రంగారావు, ఎంఈఓ కృష్ణమోహన్, జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, దామోదర్ రెడ్డి, జీవరత్నం దాస్ తదితరులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో భవిత సెంటర్ నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిధిలో జరిగిన పారా ఒలింపిక్స్‌లో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులకు సన్మానించారు.ఆపై భవిత సెంటర్‌లోని పిల్లల కోసం మెమరీ టెస్ట్, పరుగు పందెం, షాట్‌పుట్, ఇతర క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అక్కడి వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితం చేసింది. తల్లిదండ్రులకు, పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఆర్టీవో




చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ధర్మవరం ఆర్టీవో అయినటువంటి రాణి బుధవారం పాఠశాలకు సంబంధించి బస్సులను తనిఖీ చేయడం జరిగింది. వాటికి సంబంధించిన ఎఫ్సీ, ఇన్సూరెన్స్, టాక్సీ, డ్రైవింగ్ లైసెన్స్ బస్సు కు సంబంధించి సిగ్నల్ లైట్స్ ,హారను తదితర వాటిని చెక్ చేయడం జరిగింది. తదనంతరం ఆర్టీవో రాణి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, భద్రత గురించి అనేక రకాల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జి .విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో పైప్ లీకేజీ పరిష్కారం

**- మంత్రి ఆదేశాలతో చర్యలు వేగం**



శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో తుంపర్తి కాలనీ నీట్ పాయింట్ (పిటి%-%1615) వద్ద ఏర్పడిన తీవ్ర గుంట, పైప్ లీకేజీ సమస్యపై ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి వచ్చిన వెంటనే, మంత్రి అత్యంత ప్రాధాన్యతతో స్పందించారు. మంత్రి సంబంధిత మున్సిపల్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి పర్యవేక్షణ చేపట్టారు.అక్కడే మున్సిపల్ అధికారులు, టెక్నికల్ సిబ్బందితో కలిసి పైప్ లీకేజీని సరి చేయించి, గుంతను పూడ్చేందుకు తక్షణ చర్యలు ప్రారంభించారు. రహదారి పక్కన నివసిస్తున్న కుటుంబాలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా భద్రతా చర్యలు చేపట్టడం వంటి పనులను వెంటనే ప్రారంభించారు. ప్రజలకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన పర్యవేక్షణ ఉండాలని మంత్రి ఆదేశించారు.

**ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా**

# ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ప్రతి నీటి బొట్టు విలువైనదే
- డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకోండి
- సత్యాసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్





**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు అన్నారు. నల్ల మాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు లు ఖాతాలో జమ చేయడం రైతులకు జరిగిందన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో నగదు మొత్తాలను జమ చేసినట్లు తెలిపారు. నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతు లకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతా లకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు. మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అధిక లాభాలు వస్తున్న మల్బరీ పూల సాగు పండ్ల తోటలు వాణిజ్య పంటలు సాగు చేసుకోవాలని రైతాంగాన్ని కోరారు. నల్లమాడ మండలం చెరువు వాండ్లపల్లికి చెందిన మహిళా రైతు వనజ ఎకరా మల్బరీ సాగు ద్వారా 23 రోజుల్లో లక్ష 40వేలు ఆదాయాన్ని పొంది ఇందులో రూ. 20 వేలు ఖర్చులకు పోను మిగతా రూ.1,20, 000 ఆదాయాన్ని సాధించినట్లు, ముఖ్యంగా ప్రభుత్వం రాయితీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసు కోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడు గులు వేస్తూ సుపరి పాలన సాగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పంటల్లో అంతర్ పంటలు కూరగాయల సాగు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. రైతుల సమస్యల పై అద్భుతంగా మాట్లాడిన దొన్నికోట కు చెందిన రైతు కేశవరెడ్డి , మహిళ రైతు వనజను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో క మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్, సర్పంచ్ భారతి, సింగిల్ విండో అధ్యక్షుడు రమణారెడ్డి , మండల టిడిపి కన్వీనర్ శివశంకర్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పశుసంవర్ధక అధికారి సుబదాస్ , ఉద్యానవన అధికారి చంద్రశేఖర్, ఏపీఎం ఐపి అధికారి సుదర్శన్ సెరికల్చర్, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు, వ్య సాయ శాఖ సిబ్బంది పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది. రైతు భరోసా కేంద్ర సిబ్బంది ఆయా శాఖల అధికారులు,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, సింగల్ విండో డైరెక్టర్ వై గంగులప్ప నాయుడు.సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి. డాక్టర్ బుట్టి నాగ భూషణ్ నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా జే. హనుమేష్ బాధ్యతల స్వీకరణ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలోని డిప్యూటీ ఎంపీడీవో గా జే. హనుమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.. ఆయన సీనియర్ సహాయకుల నుండి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ( గ్రామ సచివాలయ ల కి ) పదోన్నతి పై వచ్చినట్లు పంచాయతీరాజ్ పరిపాలన అధికారి బలరాం రావు ఒక ప్రకటనలో తెలిపారు... ఈ సందర్భంగా మండలంలో ఉండే సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు..

## జీతం ఇవ్వనందుకు పేలుడు పదార్థాలు చోరీ



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామంలో ఉన్న లికార్తికేయ ఎంటర్ప్రైజెస్‌లి ఎక్స్ప్లోజివ్ మ్యాగజైన్లో జరిగిన దొంగతనం కేసులో అక్కడే పని చేస్తున్న వ్యక్తులకు ఏడాదిగా జీతాలు ఇవ్వలేదని ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడ్డారని తాడిపత్రి లిఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరిలి పేర్కొన్నారు. దొంగతనం కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులను బుధవారం లితాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ ఆదేశాల మేరకు సి ఐ రామ సుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, ట్రైనింగ్ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిలి అరెస్టు చేసి వివరాలను వెల్లడించారు. యాడికి మండలం చందన గ్రామానికి చెందిన లినగరి రవికుమార్‌లి పామిడి మండలం నాగిరెడ్డి కాలనీకి చెందిన లిచిట్టావుల రాములి కర్నూలు జిల్లా మద్దికేర మండలం చెందిన లిఉప్పర వీరేశ్‌లి అనే వ్యక్తులు సోమవారం రాత్రి లికార్తికేయ ఎంటర్ప్రైజెస్ కిరణ్‌లి చెందిన గోదంలో నిల్వ ఉంచిన మందు గుండు పేలుడు సామాగ్రిని మిద్దెకు రంధ్రం వేసి వాటిని దొంగలించారు. లిరోహిత్ కుమార్ చౌదరిలి లిసిఐ రామసుబ్బయ్యలి లిఎస్సై ఆంజనేయులులి లిశిక్షణ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డిలి సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు విచారణ చేపట్టిన 24 గంటల్లోపు దొంగలించిన వ్యక్తులను అరెస్టు చూపడంతో లిఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరిలి సిబ్బందిని అభినందించారు

## మంగళకర విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర కళాశాల విద్యార్థి ఫుట్బాల్ టోర్నమెంట్లో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మంగళకర కళాశాలలో బి బి ఏ మూడవ సంవత్సరం చదువుతున్న బోయ బాబు, అనే విద్యార్థి, విశాఖపట్నంలో జరిగిన అంతర్ జిల్లాల సీనియర్ ఫుట్బాల్ టోర్నమెంట్లో, ప్రతిభ కనబరిచి, సీనియర్ మెన్స్ సంతోష్ ట్రోఫీ, ఫుట్బాల్ సీనియర్ జాతీయ జట్టుకు ఆంధ్ర ప్రదేశ్ తరపున, పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్ ఏవో జయచంద్ర రెడ్డి , మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, పిడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు.

## తిరుమాడ వీధులు విస్తరణకు కొలతలు



**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి తిరువీధుల విస్తరణకు బుధవారం పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి సాయిప్రసాద్, సచివాలయ సిబ్బంది కొలతలు చేపట్టారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి పట్టణాభివృద్ధి తో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి, తిరుమాడ వీధులు విస్తరణ పై ఇప్పటికే ఉన్నతాధికారులతో సమావేశం సైతం నిర్వహించారు. అలాగే పట్టణంలోని రాజకీయపక్షాలు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రజల అభీష్టం మేరకు కొలతలు సేకరించి, ఆపై తిరుమాడ వీధులు విస్తరిస్తామని పేర్కొనడం జరిగింది. ఈ మేరకు బుధవారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కొలతలు వేయడం జరిగింది. త్వరలోనే విస్తరణ పనులు ప్రారంభం కానున్నాయి.

## విద్యార్థులతో ఆప్యాయతగా గడిపిన మంత్రి సవిత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని బుదవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ సందర్శించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా? భోజనం బాగుంద ఉపాధ్యాయులు సక్రమంగా బోధిస్తున్నారా? అని మంత్రి అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు అందరూ బాగా కష్టప డి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు జిల్లా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించిన ఆర్థిక మంత్రి....

**పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుంది.. పయ్యావుల కేశవ్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్...** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం మధ్యాహ్నం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్... ఈ సందర్భంగా యాదృచ్ఛికంగా పలు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని తనిఖీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.. మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుంది. గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి.. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్థవిహితంగా పరిష్కరించాలి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ సిస్టం) కార్యక్రమం గురించి అందరికీ అర్థం కావాలి...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.. ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలి.

## భవిత కేంద్రంలో ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**హిందూపురం మేజర్ న్యూస్:–** పట్టణంలో ఎంజిఎం పాఠశాల ప్రాంగణంలో ఉన్న స్థానిక భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, జిల్లా అదనపు జడ్జ్ శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పిల్లలు దేవునితో సమానులు వీరికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందరూ అందివ్వాలని, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి రాయితీలు తల్లిదండ్రులు వాళ్ల పట్ల ఏ విధంగా వ్యవహరించుకోవాలని,దివ్యాంగులకు సంబంధించిన అన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని, దివ్యాంగులుగా ఉంటూ వివిధ రంగాలలో ప్రావీణ్యులు అయిన వారి యొక్క విజయగాథలను వివరించారు. అనంతరం పిల్లలకు పెన్సిల్స్, క్రయాన్సు ,విద్యకు సంబంధించిన వస్తువులు అందజేసి వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈఓ లు డాక్టర్ ఏ హెచ్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి, భవిత కేంద్రం శాశ్వత దోనర్ రాంప్రసాద్, న్యాయవాదులు, ఎంజీఎం పాఠశాల హెచ్.ఎమ్. రంగనాయకులు, దుర్గాబాయి దేశ్ముఖ పాఠశాల హెచ్.ఎమ్. సూర్యనారాయణ, ఐఆర్పిలు లలిత, నందిని , తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 03:** నగరంలోని ఐటిఐ కళాశాల వద్ద వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నార్పల మండల కేంద్రానికి చెందిన కుల్లాయి స్వామి అనే వ్యక్తి బుధవారం మధ్యాహ్నం రైలు కిందపడి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన స్థానికులు 108 సహాయంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. 108 సిబ్బంది సుధాకర్ రెడ్డి వీరేశ వరితకుదిన స్పందించి అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. దీంతో విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అతనికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు.

# నీటి ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** శ్రీ సత్యసాయి జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎంఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న శ్రీ సత్యసాయి జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటివరకు ఎన్ని చెరువులకు నీరు ఇచ్చారు, చేపట్టిన పనులు ప్రగతి తదితరాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న 1186 చిన్న నీటి ట్యాంకులలో ఎన్ని ట్యాంకులలో ఎన్ని టీఎంసీల నీరు ఉంది, ఇంకెన్ని చెరువులలో నీరు నింపాల్సి ఉందని కలెక్టర్ ప్రశ్నించగా చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ 1186 చిన్న నీటి చెరువుల సామర్థ్యం 15.32 టీఎంసీలని, ఇందులో 680 చెరువులలో మొత్తంగా 5.702 టీఎంసీల నీరు ఉందని వివరించారు. మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల కు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 0.8 టీఎం సీ నీరు ఉందని, రామగిరి మండలం అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులో 0.01 టీఎంసీ నీరు ఉన్నట్లు వివరించారు. రూ.3.39 కోట్ల ఖర్చుతో 198 చెరువులకు సంబంధించిన పనులు చేపట్టగా, ఇందులో 85 పనులను నీటి సంఘాల సంస్థలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో హెచ్ఎంఎస్ఎస్ ఈఈ రాజస్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఎంఎస్ఎస్ ద్వారా 183 చెరువులకు గాను 5.08 టీఎంసీ నీరు అవసరం అవుతుందని, ఇప్పటివరకు 60 చెరువులలో 3.10 టీఎంసీ నీరు నెప్పినట్లు పేర్కొన్నారు. భూగర్భజల శాఖ అధికారులు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈలు మురళి శ్రీనివాసులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డప్ప, మైనర్ ఇరిగేషన్ డిఈ గంగాద్రి, సిపిఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# నేషనల్ హైవే స్థలం పేరుతో రూ.25 లక్షల ఘరానా మోసం

**అడిగితే ప్రాణహాని బెదిరింపులు!**

**ముగ్గురు ఉద్యోగులపై నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు!**

**అనంతపురం ఏపీ క్రైమ్ మేజర్ న్యూస్..** అనంతపురం నగరంలో నేషనల్ హైవే భూబదిలీ పేరుతో ఘరానా మోసం వెలుగుచూసింది. స్థలం మంచి రేట్‌కు అమ్ముడవుతుందని నమ్మబలికి 25 లక్షలు తీసుకుని మోసం చేసిన ముగ్గురు ఉద్యోగుల తీరు స్థానికాల్లో సంచలనంగా మారింది. డబ్బులు అడిగితే ఎక్కడైనా చెప్పుకో, ప్రాణాలు తీస్తాంఅంటూ బెదిరింపులకు దిగడం మరింత కలకలం సృష్టించింది. శ్రీనగర్ కాలనీకి చెందిన శేఖర్‌కు రంగనాథ్, మారుతి, పవన్‌కుమార్ అనే ముగ్గురు ఉద్యోగులు నేషనల్ హైవేలో తమకు స్థలం ఉందని, మంచి బేరం వస్తుందని చెప్పి 25 లక్షల రూపాయలను అడ్వాన్స్‌గా తీసుకున్నారు. మూడు నెలల తర్వాత రిజిస్ట్రేషన్‌కు వచ్చిన శేఖర్‌కు అసలు వాస్తవం తెలిసి షాక్ అయ్యాడు. హైవే ఆఫీస్‌లో బాంబు పేలిన నిజాలు, రిజిస్ట్రేషన్ కోసం నేషనల్ హైవే కార్యాలయానికి వెళ్లిన శేఖర్‌కు అధికారులు చెబిన వివరాలు ఇలా ఉన్నాయి. ముగ్గురు ఉద్యోగులు అమ్ముతున్నామంటున్న స్థలం అసలు ప్రభుత్వ భూమి, ఇప్పటికే హైవే రోడ్డులో డివైడర్‌లోకి వెళ్లిపోయిన భాగంఅ భూమికి సంబంధించి నష్టపరిహారం కూడా తీసుకున్నట్లు స్పష్టం, శేఖర్‌కు తగిన ఆధారాలను అధికారులు అందజేయడంతో అతను నిలువునా మోసపోయినట్లు తెలిసింది. డబ్బులు అడిగితే బెదిరింపులుఈ విషయంపై ముగ్గురిని నిలదీసిన శేఖర్‌కు ఇచ్చిన సమాధానం మరింత భయంకరం:

**నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకో, డబ్బులు అడిగితే ప్రాణాలు తీస్తాం.**

సుమారు రెండు సంవత్సరాలుగా శేఖర్ డబ్బులు ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినా, నాటకాలు చేస్తూ తప్పించుకుంటూ వచ్చారు. ఎస్సై ప్రసాద్ లోతుగా దర్యాప్తు, మోసం నిజమని తేల్చారు. చివరకు జిల్లా ఎస్పీని ఆశ్రయించిన శేఖర్ ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఎస్సై ప్రసాద్ స్వయంగా నేషనల్ హైవే ఆఫీస్‌కు వెళ్లి విచారణ చేయగా, ముగ్గురు ఉద్యోగులు శేఖర్ వద్ద డబ్బులు తీసుకున్న విషయం..ప్రభుత్వ భూమిని తమదిగా చూపించి మోసం చేసిన విషయం..నష్టపరిహారం కూడా తీసుకున్న దారుణం. అన్నీ ఆధారాలతో బయటపడ్డాయి.





**చీటింగ్ ,బెదిరింపుల కేసులు నమోదు.**

అన్ని ఆధారాలతో ముగ్గురిపై చీటింగ్, బెదిరింపుల కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మోసం చేసే ఎవరైనా చట్టం వదలదు కటకటాలు తప్పవు" అని నాలుగో పట్టణ పోలీసులు హెచ్చరించారు.

**ప్రజలకు హెచ్చరిక..** స్థలాల పేరుతో వైట్ కలర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు హెచ్చరిస్తున్నారు:

స్థలాలు కొనుగోలు చేసే ముందు రికార్డులు, ప్రభుత్వ వివరాలు పూర్తిగా చెక్ చేసుకోవాలి, మాయమాటలు చెప్పి మోసం చేసే వారిని నమ్మవద్దు.

## నిద్రలో వచ్చిన

# మృత్యు పాశం!!

**పాము కాటుకు ఇద్దరు చిన్నారులలో,**
**బాలుడు మృతి, అన్న పరిస్థితి విషమం!!**
**అనంతపురంలో విషాదం!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

నిద్రలో నిశ్శబ్దమై,,
రాత్రి పళ్ళెం నిండా నిశ్శబ్దం,
ఆ నిశ్శబ్దానికే చెమటలు పట్టించిన
ఒక విషపు నీడ,

అమ్మ ఒడిలోనే నిద్రపోయిన
రెండు చిన్న హృదయాలు,
స్వప్నాల గడప తొక్కకముందే
విషం వీపు మీద పడ్డ గాయాలు.

తెలియకుండానే నొప్పిని మోసిన
ఆ చిన్న చేతులు,
.అమ్మా కడుపు నొప్పి,అన్న మాటలోనే
ప్రాణాలు నిస్సహాయంగా వణికిపోయాయి.

మార్గమధ్యంలోలే ఓ శ్వాస ఆగిపోయింది,



పగిలిన గూడు లా,,
మరో చిన్న శ్వాస ఆస్పత్రి మంచంపై
మరణం తో పోరాడుతోంది.

ఒక ఇంటి వెలుగు చీకటై,
ఒక గ్రామం కన్నీటి వర్షంలో తడిసి,
బాల్యం ఎంత సున్నిత మో,
మళ్లీ మరోసారి గుర్తుచేసింది
ఈ నిద్రలో వచ్చిన మృత్యుపాశం.

అనంతపురం జిల్లాలో అమానుష విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రలో ఉన్న ఇద్దరు చిన్నారులకు పాము కాటేయడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది. పాము కాటేసిన విషయం తెలియకుండానే చిన్నారులు తీవ్ర కడుపునొప్పితో విలవిల్లాడడంతో కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ సంఘటన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు గ్రామంలో వెలుగులోకి వచ్చింది.

కండ్లగూడూరుకు చెందిన వీర నారాయణ స్వామి, లక్ష్మీ దంపతుల కుమారులు శివ నారాయణ 9 సం,శివరామరాజు 11 సం , సహోదరులు. మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు బాలురు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటేసినట్లు భావిస్తున్నారు. చిన్నారులకు విషం శరీరమంతా వ్యాపించడంతో ఉదయం లేవగానే వారికి తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. అయితే పాము కాటు గురించి ఎలాంటి అవగాహన లేకపోవడంతో తల్లిదండ్రులు సాధారణ అనారోగ్యంగా భావించి పిల్లలను వెంటనే పామిడి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చిన్న కుమారుడు శివ నారాయణ పరిస్థితి మార్గమధ్యంలోనే విషమించి ప్రాణాలు కోల్పోయాడు. అన్న శివరామరాజు పామిడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమయానికి యాంటీవెనమ్ అందించకుండా ఆలస్యమైనందున విషం ప్రభావం మరింత పెరిగిందని వివరించారు.

కండ్ల గూడూరు గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చిన్నారి మృతితో గ్రామంలో శోకసంద్రం అలుముకుంది. శివరామరాజు త్వరగా కోలుకోవాలని గ్రామస్థులు ప్రార్థిస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో..

## స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా హాజరైన జేఎన్టీయూఏ వైస్ చాన్సలర్ డా.హెచ్.సుదర్శన్ రావు, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం నగరం, జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం ఆధ్వర్యంలో స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహిక అంకురార్పణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు నూతన ఆలోచనల అభివృద్ధి, స్టార్టప్ స్థాపన దిశగా మార్గదర్శకత అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ వైస్ చాన్సలర్ డా. హెచ్.సుదర్శన్ రావు, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఐసి జిఎం శ్రీనివాస్ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్కేయు ఏఐసి ప్రతినిధి చంద్రమౌళి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది హాజరయ్యారు. అతిథులు తమ ప్రసంగాల్లో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, కొత్త వ్యాపారాల్లో అవకాశాలు, సాంకేతికత ప్రాధాన్యం వంటి అంశాలపై పాల్గొనేవారికి విలువైన సూచనలు అందించారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచేందుకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపు నిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, స్పార్క్ కార్యక్రమం ద్వారా ప్రాంతీయ యువతలో సృజనాత్మక ఆలోచనల పట్ల ఆసక్తి పెంపొందుతుందని, స్టార్టప్ రంగంలో వీరికి మార్గదర్శకత అందించడంలో ఈ వేదిక కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు.

# రైతన్న మీ కోసం' కార్యక్రమం విజయవంతం



తాడిమర్రి మేజర్ న్యూస్ : వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చే లక్ష్యంతో, మండల పరిధిలోని 10 రైతు సేవా కేంద్రాల్లో "రైతన్న మీ కోసం" ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, లాభసాటిగా సాగు చేసేందుకు పాటించాల్సిన మెలకువలు, మరియు ఆధునిక సాంకేతిక విధానాలపై లోతుగా చర్చించారు. ఈ చర్చల సారాంశాన్ని, కీలక సిఫార్సులతో కూడిన విస్తృత నివేదికను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ నివేదికలో రబీ 2025, ఖరీఫ్ 2026, మరియు ముఖ్యంగా రబీ 2026 పంట కాలాల్లో మండలంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో కనీసం 15% అదనపు ప్రగతి సాధించాలని రైతులకు తెలియజేస్తూ, అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై రైతులకు దిశానిర్దేశం చేశారు. మండల పరిషత్ అధికారి వెంకట రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను, సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మెరుగైన దిగుబడుల కోసం సామూహిక కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యవసాయ అధికారి శేఖర్ రాయ్ మాట్లాడుతూ పంటల భ్రమణం సూక్ష్మ సేద్యం పద్ధతులను అవలంబించడం ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూనే, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. మండల రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని, పంట నష్టపరిహారం వంటి అంశాల్లో రెవెన్యూ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మండలంలోని రైతులకు వ్యవసాయంలో నూతన ఉత్తేజాన్ని, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడంలో కీలకపాత్ర పోషించిందని అధికారులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు .

## రైతన్న మీ కోసం
# వర్క్ షాప్ నిర్వహణ

**వ్యవసాయ అధికారి ముస్తఫా.**



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయాధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిగిచెర్ల గ్రామంలోని రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అన్నారు. గత వారంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ వర్క్ షాప్ నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేయుచున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది అన్నారు అన్నదాత సుఖీభవ ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతము రాయితీతో డ్రిప్పు పరికరాల సరఫరా ఇతర రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్పు పరికరాల పంపిణీ ,అగ్రిటెక్, సమర్థ నీటి యాజమాన్యం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, వ్యవసాయంలో సాంకేతికత , డ్రోన్ల వినియోగము మొదలైన కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు. గడచిన మూడు సీజన్లలో సాగుచేసిన పంటల సాగు సరలి, సాగులోని సమస్యలను చర్చించడం జరిగింది అన్నారు. అలాగే రాబోయే మూడు పంట సీజన్లకు సంబంధించి పంటల సాగు ప్రణాళికపై రైతులతో చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాఘవరెడ్డి ,గ్రామ రైతులు, గ్రామ ఉద్యాన సహాయాలురాలు శిరీష, పశు సంవర్ధక సహాయకులు ప్రభాకర్, సచివాలయ సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ
# దివ్యాంగుల దినోత్సవం



చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్)

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, చెన్నేకొత్తపల్లి మండల ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో బుధవారం దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సమానత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ముఖ్య అధికారులు, విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా దివ్యాంగులు, విద్యార్థులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ, "దివ్యాంగులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఉన్నత విద్యలు అభ్యసిస్తూ, ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు. వీరి అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది," అని వివరించారు. మండల విద్యాధికారి ప్రసన్న కుమార్ నాయుడు మాట్లాడుతూ, "దివ్యాంగులను ఎవరూ చిన్న చూపు చూడవద్దు. అందరిని సమానంగా ఆదరించాలి," అని పిలుపునిచ్చారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను (ప్రైజ్‌లను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయులు నాగేంద్ర మరియు ఉమాదేవి, స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, రాము, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, టింబక్టు ఉపాధ్యాయులు, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అహోబిల నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి



చెన్నై కొత్తపల్లి:మేజర్ న్యూస్ మండల కేంద్రం లోని శ్రీ అహోబిల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి సునీత కోరారు. గ్రామ దేవాలయ కమిటీ అంచనా ప్రకారం, పునర్నిర్మాణానికి ఒక కోటి 25 లక్షల రూపాయల (రూ. 1.25 కోట్లు) నిధులు అవసరమని పేర్కొన్నారు. ఈ మొత్తం అంచనా వ్యయంలో, సుమారు 20 నుంచి 30 శాతం నిధులను గ్రామ దేవాలయ కమిటీ సొంతంగా సమకూర్చుకోగలదని కమిటీ సభ్యులు తెలిపారు. మిగిలిన 70 శాతం నిధులను ప్రభుత్వ సహాయం ద్వారా, అనగా దేవదాయ శాఖ లేదా తిరుమల తిరుపతి దేవస్థానం వంటి సంస్థల నుంచి కేటాయించాలని గ్రామ దేవాలయ కమిటీ తరపున ఎమ్మెల్యేను కోరారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్తాన నిగ్రామ దేవాలయ కమిటీ వినతిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. ఆలయ పునర్నిర్మాణ ఆవశ్యకతను తాను గుర్తించానని, ఈ విషయంపై త్వరలోనే దేవదాయ శాఖ మంత్రి ని కలిసి, నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎమ్మెల్యే హామీతో, త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల కేటాయింపు జరిగి, ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డురాదు

**- ఎంపీడీవో గంగావతి, విద్యాశాఖ అధికారులు**



రామగిరి మేజర్ న్యూస్: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో నైపు ణ్యాలు మెరుగుపరుచు కోవాలని ఆత్మవిశ్వాసం ముందు అంగవైక ల్యం అడ్డురాదు అని రామగిరి ఎంపీడీవో గంగావతి మండల విద్యాశాఖ అధికారులు వెంకట ప్రకాష్ ,శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల పిల్లలతో రామగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యం శాపమని దిగులు చెందకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని తెలిపారు. అలాగే ఎంపీడీవో గంగావతి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఐ ఈ డి ఎస్ ఎస్ ఉపాధ్యాయులు బాలరాజు, రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల గురించి అవగాహన కల్పించారు. అలాగే రేణుక, రాధ మాట్లాడుతూ భవిత కేంద్రంలో జరిగే ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ, అలవెన్సులు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది రాజశేఖర్, ఆజాద్, టీచర్ శేషు, లక్ష్మీనారాయణ, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బాగు కోరే ప్రభుత్వం ఇది..

**గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్**



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం రైతుల బాగు కోరే ప్రభుత్వం అని రామగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండల వ్యవసాయ కార్యాల యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు నీటి భద్రత అగ్రిటెక్ డిమాండ్ ఆధారిత పంటలు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వాల మద్దతు గురించి రైతులకు వివరించారు. విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయం కోసం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతమైందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు సబ్సిడీ కింద ఉలవలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రఘునాథ్ గౌడ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రొఫెసర్ ధ్యాన చౌదరి మరియు టిడిపి నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు, బూత్ కన్వీనర్లు జి గంగిరెడ్డి, జి దుర్గప్ప, వడ్డే నాగరాజు ,ఎస్సీ సెల్ నాయకులు క్రాంతి ,తిప్పన్నా, మల్లేష్, కానుగులకుంట మల్లికార్జున, చల్లగుండ్ల ముత్యాలమ్మ, బి కే శ్రీనివాసులు ,కొత్తపల్లి నాగేంద్ర, జి మూర్తి యాదవ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామక ప్రకటన



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తాడిమర్రి ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ) పోస్టుకు ఒక ఖాళీ ఉందని మండల విద్యాశాఖ అధికారులు కృష్ణ మోహన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకి అవసరమైన అర్హతలు కలిగిన అభ్యర్థులు 2025 డిసెంబర్ 5వ తేదీ లోపు తమ అప్లికేషన్లు, సంబంధిత సర్టిఫికెట్లు సహా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, తాడిమర్రి వద్ద వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. నియామకం పూర్తిగా నియమావళి ప్రకారం పారదర్శకంగా నిర్వహింపబడతుందని తెలిపారు. అయన మాట్లాడుతూహిందీ బోధనపై ఆసక్తి, అర్హత, అనుభవం కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెరుగుదల దృష్ట్యా ఈ నియామకం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎంపికైన ఇన్స్ట్రక్టర్ పాఠశాలలో హిందీ బోధనతో పాటు విద్యా నాణ్యత అభివృద్ధికి సేవలు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాన్ని ఆశిస్తున్న అర్హులైన అభ్యర్థులకు ఈ ప్రకటన ఉపయుక్తం కానుందని అధికారులు తెలిపారు. నియామకానికి సంబంధించి మరిన్ని వివరాలు మండల విద్యాశాఖ కార్యాలయంలో లభ్యమవుతాయని వారు తెలియజేశారు.

## ప్రిజనర్స్ ఎస్కార్ట్, గార్డు డ్యూటీల సిబ్బందికి

# ఆధునిక ఫైరింగ్ శిక్షణ

### ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మన్నీల మైదానంలో ఏఆర్ బలగాల వినూత్న సాధన



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ. జగదీష్ ఆదేశాల మేరకు ప్రిజనర్స్ ఎస్కార్ట్ సిబ్బంది, గార్డు డ్యూటీల సిబ్బంది, అలాగే పీఎస్వోల కోసం ప్రత్యేక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని అనంతపురం ఏఆర్ విభాగం విజయవంతంగా నిర్వహించింది. ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నీల మైదానంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ శిక్షణలో భాగంగా సిబ్బందికి ఆర్మ్స్ హ్యాండ్లింగ్, ఆయుధాల వాడకంలో సేఫ్టీ ప్రోటోకాళ్ల అమలు, క్లోజ్ రేంజ్ మరియు లాంగ్ రేంజ్ ఫైరింగ్ టెక్నిక్స్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే నైపుణ్యాలు వంటి కీలక అంశాలపై అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్లు ప్రత్యక్ష ప్రదర్శనలతో మార్గనిర్దేశం చేశారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించడం విశేషం. ఫైరింగ్ శిక్షణలో సిబ్బంది ప్రొఫెషనల్ గా, క్రమశిక్షణతో వ్యవహరించడం పట్ల డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. "చట్ట-సువ్యవస్థ పరిరక్షణలో ఏఆర్ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే సామర్థ్యం, కాల్పుల నైపుణ్యం వంటి అంశాలు నేటి పరిస్థితుల్లో ఎంతో ముఖ్యమైనవి. ఈ శిక్షణల ద్వారా సిబ్బంది ఆధునిక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధమవుతున్నారు" అని ఆయన పేర్కొన్నారు. అలాగే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, సిబ్బంది సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని డీఎస్పీ తెలిపారు. ప్రాంత పౌర భద్రతను కాపాడడంలో, నేర నియంత్రణను బలోపేతం చేయడంలో పోలీసు బలగాల నైపుణ్యం, అప్రమత్తత చాలా ముఖ్యం. అటువంటి నైపుణ్యాలను పెంపొందించడానికి ఏఆర్ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమం పోలీసు వ్యవస్థలో ప్రొఫెషనలిజాన్ని మరింత బలోపేతం చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## మెగా పిటిఎం 3.0కు పాఠశాలలను ముస్తాబు చేస్తున్న సర్పంచ్ సరోజా నాగేనాయక్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం 3.0 తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం డిసెంబర్ 05 తేదీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆ గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగేనాయక్ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పాఠశాల ఆవరణ మొత్తం జెసిబి సహాయంతో పరిశుభ్రం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజా నాగేనాయక్ మాట్లాడుతూ మంత్రి సవితమ్మ అదేశాలతో మెగా పిటిఎం 3.0 సందర్భంగా మేజర్ పంచాయతీలో ఉన్న పాఠశాలలన్నీ శుభ్రం చేస్తున్నామని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణ జరుపుకోవాలని కూటమి ప్రభుత్వం ధ్యేయం అని సర్పంచ్ సరోజా నాగేనాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజా నాగేనాయక్, మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నరసింహులు, ఉపాధ్యాయులు ఓబులేసు, బాబు నాయక్, పి ఈ టి అజీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీరు



**కనేకల్లు, మేనేజర్ న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన వాగ్దానాల నిలబెట్టుకోవాలని కనేకల్ మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ బీర్ అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలి ఇచ్చే ఆదుకోవాలని బుధవారం తహసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పేరు మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రం లోని సర్వేనెంబర్ 41 అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2005లో కనేకల్ పట్టణంలో సీలింగ్ భూములు కొనుగోలు చేసి ఆ భూములు సర్వే నంబర్ 40, 41 ఈ రెండు సర్వే నంబర్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేశారు ఆనాటి నుండి ఆ లేఔట్లలో మౌలిక వసతులు లేక నిర్మాణాలు చేపట్ట లేకపోయారు 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నది కానీ ఏ ఒక్కరికి కూడా టిడిపి ప్రభుత్వం ఇంటి స్థలాలు పట్టాలు ఇచ్చిన దాఖలా లేదు కావున అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఇంటి స్థలాలు పట్టణంలో ఇంటి స్థలాలు ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని నమ్మపలికి అధికారం చేపట్టగా ఆయన ఎక్కడ సెంటు భూమి కొనుగోలు చేయకుండా గత వైయస్ రాజశేఖర్ రెడ్డి కొన్న ఆ భూమిని ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఇంటి స్థలాలు పట్టాలను పేదల నుండి లాక్కొని ఆ భూమిలోనే గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణంలో ఒక సెంటు ప్రకారం ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. మరి ప్రస్తుత టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఒకటిన్నర సెంటు ఒక సెంటు ఇంటి స్థలాలు ఇచ్చింది. ఆ స్థలం ఎటు సరిపోదు కాబట్టి మా ప్రభుత్వం అధికారంలో వస్తే గ్రామంలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇల్లు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నమ్మ పలికి అధికారం చేపట్టి 18 నెలలు అయిపోయి నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇంటి స్థలాలు మరి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పోరాటాలు, ధర్నాలు చేసిన తర్వాత ప్రస్తుతం ఇంటి స్థలాలు ఇవ్వడానికి అర్జీలు గ్రామ వార్డు సచివాలయం నందు ఆన్లైన్ చేయించుకున్నారు. వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి కదా టిడిపిప్రభుత్వం ఎక్కడా భూమికొనుగోలు చేయకుండా గతంలో ఇచ్చిన పేదలఇంటి పట్టాలు మరియు ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం కొరకు హౌసింగ్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకున్నారు. హౌసింగ్ ఆఫీసర్లు లబ్ధిదారులకు మీ దగ్గర ఉన్న ప్రభుత్వం ఇచ్చిన డి ఫారం పట్టాను తీసుకెళ్లి ఎమ్మార్వో కి చూయించి ఆ పట్టా పైన ప్రస్తుతం ఆన్లైన్ పొజిషన్ సర్టిఫికెట్ తీసుకువస్తే మేము హౌసింగ్ శాంక్షన్ చేస్తామని చెప్పడంతో ఆ లబ్ధిదారులు స్థానిక అధికారులను ఆశ్రయించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారులను అడ్డం పెట్టుకొని గత 2020లో ఇచ్చిన ఇంటి పట్టాలు స్థలాలను రద్దు అయిపోయాయని అధికారులు చెప్పడం చాలా బాధాకరం కాబట్టి ఇలాంటి అబద్ధాల వాగ్దానాలు చెప్పి అధికారం చేపట్టి పాలిస్తున్న ఇలాంటి ప్రభుత్వాలు పేదల ఉసురు తగిలి కొట్టుకుపోతారని సిపిఐ పార్టీగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గౌస్ పీర్, తిప్పేస్వామి, కే ఖాసీం, ఆసిఫ్, రహీం బి, శర్మాస్ బి, భాగ్యమ్మ, షాహిదా ఆఫ్గాన్, షాహినా బి, పద్మ, తిప్పమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

### - మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం లో పట్టణ వాలంటీర్ల టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ గోపాల్ నాయక్, టిపిఆర్ఓ విజయ భాస్కర్, వయోజన విద్య పర్యవేక్షికులు సి ఓ లు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మెప్మా వారు నిర్వహించే ప్రతి సమావేశంలో "ఉల్లాస్ అక్షర ఆంధ్ర" అంశాన్ని అజెండాలో మొదటి పాయింట్ గా ఉంచాలని సిఓ లకు ఆర్పీలకు సూచించారు. నోడల్ ఆఫీసర్ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ పట్టణములో ఈ సంవత్సరంలో 7860 మంది నిరక్షరాశులను గుర్తించడం జరిగిందని, మెప్మా వారి సహకారంతో ఫిబ్రవరి 2026 వరకు తరగతులు నిర్వహించి అనంతరం మార్చి 2026లో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారిని అక్షర రాశులుగా గుర్తించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. పర్యవేక్షకులు ఉషారాణి మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణ విధానం వయోజనులకు బోధించే పద్ధతుల వంటి అంశాలపై వారి శిక్షణ ఇచ్చారు. జీవోలు అందరూ మాట్లాడుతూ వాలంటీర్ల సహకారంతో నిరక్షరాస్యులు అయిన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దుతూ అక్షరాస్యతలో అగ్రస్థానంలో ధర్మవరం ఉండాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఓలు, ఆర్పీలు, అకౌంటెంట్లు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా చికెన్, మటన్ అధిక ధరలో నిర్వహిస్తున్న యజమానులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని ప్రభుత్వ నిభందనలను అనుసరించకుండా ఇష్టానుసారంగా విక్రయిస్తున్న చికెన్, మటన్ విక్రయదారులపై చర్యలు తీసుకుని వినియోగదారులకు న్యాయం చేయాలని కంబదూరు మండల ఎరుకల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు పేర్కొన్నారు. విక్రయాల వద్ద ధరల పట్టిక, లైసెన్స్ వివరాలు తెలియజేసే బోర్డు ఉంచాలన్న నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా మాంసం విక్రయించి, వినియోగదారులను మోసం చేస్తున్న నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఈ సందర్భంగా సూచించారు. తాజా మాంసం విక్రయించకుండా ఫ్రిజ్ లో ఉంచి, విక్రయిస్తున్నారని ఆయన అన్నారు.అటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ఇటు ప్రజారోగ్యానికి హాని కల్గిస్తున్న మాంసం విక్రయ దారులపై నిఘా ఉంచి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అనారోగ్యానికి గురి అయిన గొర్రెలు, మేకలు కోసి మాంసం విక్రయిస్తున్నట్లు పిర్యాదులు కూడా తమ దృష్టికి వచ్చాయని ఆయన అన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి, నాణ్యమైన మాంసం విక్రయించుటకు తగు చర్యలు చేపట్టి వినియోగదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## కనేకల్ క్రాస్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ

### పూజారిని సన్మానించిన వన్నూరు స్వామి గురుస్వామి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం పరిధిలోని కణేకల్ క్రాస్ గ్రామంలో కావలి వన్నూరుస్వామి (18వ పడి గురుస్వామి) కావలి రాహుల్ దేవ్ స్వామి (కన్నె స్వామి) ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వినయ్ స్వామిని ఘనంగా సన్మానించారు. శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం నేయి భిషేకం తేనాభిషేకం పాలాభిషేకం గందాభిషేకం నిర్వహించి 18 మెట్లను అరటి పట్టలతో అలంకరించి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాలధారణ చేసిన భక్తులు, సామాన్య భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. అయ్యప్ప మాల వేసిన చిన్నారులు శరణాలు చెబుతూ స్వామివారి భజన నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్లు ఎర్రగుంట పుల్లంపల్లి పూలచెర్ల నల్లంపల్లి తదితర గ్రామాల లో మాల వేసిన అయ్యప్ప స్వాములు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోబ్రే నాయక్ కు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని డిఆర్ కాలనీ నందు వెలసిన మారెమ్మ దేవాలయం నందు ఎస్టియు శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోపాల్ నాయక్ ను బంజారా ఉద్యోగ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామదాస్ నాయక్, వి శంకర్ నాయక్, రవి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణా నాయక్, చంద్ర నాయక్, మనోహర్ నాయక్, చంద్ర నాయక్, బిజినెస్ మాన్ మనోహర్ నాయక్, బాపూజీ నాయక్, మోహన్ నాయక్, ఎల్ఐసి ఏజెంట్, బిఎస్ఎన్ఎల్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్లలో రైతన్నా, మీకోసం ముగింపు కార్యక్రమం

### ముఖ్యమంత్రి చంద్రబాబు లైవ్ షో ప్రత్యక్ష ప్రసారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని రాకెట్ల రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమాన్ని ఏ డి ఏ ఎస్. సత్యనారాయణ పర్యవేక్షణలో ఏవో రామకృష్ణుడు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వీక్షించేందుకు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవ కేంద్రంలో రైతన్నా మీకోసం వర్క్ షాప్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లైవ్ షో ను ఏర్పాటు చేశారు. ఏవో రామకృష్ణుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న రైతన్నా మీకోసం వర్క్ షాప్ ను మండల వ్యాప్తంగా 14 రైతు సేవా కేంద్రాలలో రైతులు వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు రైతు సేవా కేంద్రం పరిధిలో కావలసిన యంత్ర పరికరాలు, సబ్సిడీ డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలు ఎన్ని కావాలో అంచనా వేసినట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలులో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించినట్లు చెప్పారు. ఉద్యాన పంటలు, మత్స్య సంపద, పశుసంవర్ధక శాఖ సంబంధించిన ప్రణాళికలు తయారు చేసినట్లు వెల్లడించారు. శాస్త్రజ్ఞులు రైతులకు పలు రకాల పంటల సాగు వాటి సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులు, ఎం పి ఈ ఓ రామ్మూర్తి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కనేకల్ నుండి పట్టణాలకు

# వెళ్లాలంటే భయం

### ఎన్ని బస్సులు మారుతూపోవాలి

### పట్టించుకోని ప్రజాప్రతినిధులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండలం నుండి బళ్లారి కళ్యాణదుర్గం హిందూపురం పావుగడ అనంతపురం తదితర పట్టణాలకు వెళ్లాలంటే ప్రజలు రెండు మూడు బస్సులు మారుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. కనేకల్ నుండి పై పట్టణాలకు డైరెక్ట్ గా బస్సు లేనందున ప్రజలు అనంతపురం పోవాలంటే ఉరవకొండ మీదుగా బస్సు మారి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అలాగే బళ్లారికి వెళ్లాలంటే కనేకల్ క్రాస్ దిగి కనేకల క్రాసుల బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండి బళ్లారికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనేకల్ పట్టణంలో అనంతపురం గుంతకల్లు కళ్యాణదుర్గం హిందూపురం మడకశిర బళ్లారి చెలికేరా బెంగుళూరు ప్రతిరోజు వచ్చేవి పోయేవి 2025 సంవత్సరములో ఇక్కడి నుంచి బస్సులు కనబడకుండా పోయాయి. ఇదే విషయం కళ్యాణదుర్గం ఆర్ఎం డిపో మేనేజర్ ని అడగగా వివరణ అడగగా కళ్యాణదుర్గం నుంచి కనేకల్ కు రావుటకు బస్సులకు జనాలు బస్సులో లేరని ప్యాసింజర్లు లేరని కలెక్షన్లు లేవని చెప్పారు కానీ కళ్యాణదుర్గం నుండి డైరెక్ట్ గా బళ్లారికి మాత్రం తోలుతున్నారు. కనేకల్ క్రాస్ మీదుగా వెళుతున్న బళ్లారి బస్సులను కనేకల్ గ్రామంలో ఇది వరకు వచ్చేటివి ఇప్పుడు అవి కూడా



రాకుండా అయిపోయాయి. ప్రజలు ఇక బస్సులు కనేకల్ గ్రామంలోకి రావడం లేదని తెలిసి కింద మీద పడి బళ్లారికి వెళ్లేవారు కళ్యాణదుర్గంకు వెళ్లేవారు కనేకల్ క్రాస్ కు వెళ్లి అచ్చట నుండి వేరే బస్సుల ద్వారా ఆటోల ద్వారా వెళ్లవలసి పరిస్థితి వచ్చింది. ఇంకా అనంతపురం వెళ్లే వారైతే ఇంక చెప్పే అవసరం లేదు కనేకల్ నుంచి ఉరికొండకు వెళ్లి ఉరుకొండ నుంచి అనంతపురంకి కనేకల్ నుంచి కళ్యాణదుర్గం నుంచి అనంతపురంకి వెళ్ళవలసి వస్తుంది. ఇంకా హిందూపురంలో అయితే కనేకల్ నుంచి క్రాస్ కి వెళ్లి క్రాస్ నుంచి కళ్యాణదుర్గం వెళ్లి కళ్యెంత నుంచి హిందూపురం కి వెళ్ళవలసి వస్తుంది. ఇంకా బెంగళూరు బస్సులు అయితే శశి మిరా కనేకల్ గ్రామం రానురాను బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కనేకల్ ప్రజలని చెబుతున్నారు 20 సంవత్సరాల నుండి ఈ కనేకల్ మండలానికి ఆర్టిసి గ్రహణం పట్టిందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రజల రవాణా వ్యవస్థను పట్టించుకోకుండా అడపా దడప బస్సులు నడుపుతూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని ప్రజల బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## యస్టీయు నూతన కార్యవర్గం



కుందుర్పి, మేజర్ న్యూస్: కుందుర్పి మండల ఎస్టియు నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేసినట్లు ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీకృష్ణమూర్తి పత్రికలకు తెలియజేశారు. అధ్యక్షులుగా కే రేవన్న. ఉపాధ్యక్షులుగా:.ఆర్ మల్లికార్జున,.శివకుమార్ ,చిరంజీవి, రామాంజినేయులు ప్రధానకార్యదర్శిగా కె.తిప్పేస్వామి, సహాయ కార్యదర్శిలుగా, మహేష్, గురుస్వామి, .వై.యం.మల్లికార్జున, నేత్రావతి, లావణ్య ఆర్థిక కార్యదర్శి: డి.మంజునాథ, సహాయ ఆర్థిక కార్యదర్శి: సాకమ్మ,,పుష్ప మరియు సిపియస్ కన్వీనర్:కె.బాబు మహిళా కన్వీనర్:.పి.వాణిశ్రీ,వరలక్ష్మి ఎనిమిది మంది జిల్లా కౌన్సిలర్స్ గా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పోరాట చరిత్ర కలిగిన ఎస్టియు మండల సమితి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని తమపై నమ్మకంతో అందించిన బాధ్యతలను జాగ్రత్తగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నారాయణప్ప, చన్న రాయప్ప, రాధాకృష్ణంరాజు అనేకమంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం దిశగా ఎమ్మెల్యే అమిలినేని అడుగులు

### అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపండి

### వడ్డే ఓబన్న విగ్రహానికి రూ.50వేలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే అమిలినేని

### కమ్యూనిటీ భవనానికి సాధ్యమైనంత త్వరగా బిల్లు మంజూరు అయ్యేలా చూస్తాం



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుధవారం చిన్నంపల్లి గ్రామంలో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి కోసం ఎక్కడికక్కడ ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలు ఏర్పాటు చేసిన ప్రజల నుంచి అనేక వినతులు వస్తున్నాయని వాటిని సాధ్యమైనంత త్వరగా అధికారులు కూడా స్పందించి పరిష్కరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. అలాగే మండలంలోని వివిధ శాఖల అధికారులతో కలసి ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీరుస్తామని, బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని సీసీ రోడ్లు, డ్రైజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వడ్డే కాలనీ వరకు టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు నడుచుకుంటూ వెళ్లి కాలనీ వాసులు నిర్మించుకున్న కమ్యూనిటీ భవనం పూర్తయినా బిల్లు కాలేదని తెలుపగా ఎంపీడీఓని పిలిచి వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లును మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేస్తున్న ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే 50 వేల రూపాయలు విరాళం అక్కడే వడ్డెర సోదరులకు అందజేశారు.

## గ్రామస్థాయి వ్యవసాయ ప్రణాళిక సమావేశం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మన హాల్ మండలం శ్రీధర్గట్ట గ్రామంలో రైతన్న మీకోసం లో భాగంగా గ్రామస్థాయి ప్రణాళిక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశ ఉద్దేశించి బొమ్మను హాల్ వ్యవసాయ అధికారి పి, సాయికుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి చర్చించడం జరిగిందని, ఈ వారంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఈ సందర్భంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. తార్పలైన్లు, స్ప్రేయర్లు, య0త్రీకరణ సంబంధించిన పరికరాలు, జింకు, జిప్సం అందుబాటులోకి తేవాలని తెలిపారు. రైతులు రసాయనపు మందులు తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపారన్నారు. ఆధారిత పంటలైన ఆయిల్ పంప్ వంటి పంటలు సాగు చేయాలని, ఫుడ్ ప్రాసెసింగ్ చేయదగ్గ పంటలను సాగు చేయాలని తెలపడం జరిగిందన్నారు. రబీకి నీరు అందుబాటును దృష్టిలో పెట్టుకొని వరి పంటను సాగు చేయాలి. ఇంకా మట్టి పరీక్షలు చేయించుకొని రైతులు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి సాయిల్ హెల్త్ కార్డ్స్ ను పొందాలని కోరడమైనది. డ్రోన్ ఆధారిత స్ప్రేయింగ్ ను అలవాటు చేసుకోవాలని, యూరియా వాడకాన్ని కూడా తగ్గించి, తద్వారా పెట్టు వాటిని తగ్గించి అధికారాన్ని పొందాలని తెలపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్, యు బలరాం రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం నుంచి శాస్త్రవేత్త శిరీష, శ్రీధర్గట్ట సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి, మండల యూత్ నాయకులు రవి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం హనుమద్ రథం సందర్భంగా ఘనంగా కన్నుల పండగగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, హనుమత్ వ్రతము, మాన హెూమము, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఆంజనేయ స్వామి మూలపేటకు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యం సంతోష్ కుమార్ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, ధర్మకర్త తమ్ముడ శ్రీనాథ్, ధర్మకర్త మండలి అన్నదాన కమిటీ సభ్యులు చైర్మన్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

## 5న తల్లిదండ్రుల సమావేశానికి హాజరుకండి

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలంఉద్దేహాళ్ గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీలు డిసెంబర్ 5 శుక్రవారం పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశం కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్నారు. ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి వచ్చి విద్యార్థుల విద్యా పురోగతిని గురించి ఉపాధ్యాయులతోనూ ప్రధానోపాధ్యాయులు తోను చర్చించి పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని ప్రతి ఇంటికి వెళ్లి సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానించిన వారిలో శ్రీ వాణి రషీదా బేగం, రాజేశ్వరి, సునీత, నీలిమ తదితరులు ఉన్నారు.



## టీడీపీ ప్రభుత్వంలోనే రైతు సంక్షేమానికి పెద్ద పీఠ

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి



కంబదూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి అన్నారు. బుధ వారం కంబదూరు మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయం నందు బుధవారం రైతన్నా మీ కోసం కార్యక్రమం ఏవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల తో పాటు మండల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొనగా, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ కాలక్రమేణా, సాంకేతిక పరిజ్ఞానంతో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో రైతు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతు సంక్షేమ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తూ, వ్యవసాయానికి పెద్ద పీట వేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం హర్షించదగ్గ విషయమని అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు మార్చుకోవాలని, పంట మార్పిడి పాటించాలని, చిరుధాన్యాల సాగు పెంచాలని ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయంతో పాటు ప్రత్యామ్నాయంగా పట్టు పరిశ్రమ, పాడి, ఉద్యాన పంటలపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. ఇందులో దండా వెంకటేశులు, మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, తలారి ఎర్రిస్వామి, ఆస్పత్రి కమిటీ మాజీ చైర్మన్ సురేంద్రలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశేఖర్‌రెడ్డి కనిపిస్తే సమాచారం ఇవ్వండి.. కుటుంబ సభ్యులు



**నల్లమాడ మేజర్ న్యూస్.** నల్లమాడ మండల చారుపల్లి గ్రామానికి చెందిన బడా సోమశేఖర్ రెడ్డి వయసు 50 సంవత్సరాలు మతిస్థిమితం కోల్పోవడం చేత ఇంటి నుంచి నవంబర్ నెల 15వ తేదీన ఇంటి నుంచి కదప జిల్లా గండి క్షేత్రానికి వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకి తెలిపి వెళ్లారని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని తండ్రి సుబ్బారెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని నవంబర్ నెలలో నల్లమాడ పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు వెళ్లిపోవడంతో తెలిసిన బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల గ్రామాల్లో కూడా వెతకడం జరిగిందని ఆచూకీ ఇంతవరకు తెలియదు. అందు కోసం పోలీసు ఉన్నతాధికారులు మా కుమారుడు సోమ శేఖర్ రెడ్డి ఆచూకీ తెలియజేసి మాకు న్యాయం చేయాలని తండ్రి సుబ్బారెడ్డి తెలిపారు. మా కుమారుడు సెల్ ఫోన్.నెంబర్ 9492 339859. వాడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా ఆచూకీ తెలిస్తే 91212913 71 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## రైతన్న మీకోసం గ్రామసభ



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గుండు వారి పల్లి పంచాయతీ గుండువారిపల్లి లో రైతన్న మీకోసం కార్యక్రమానికి గ్రామ రైతులు ప్రజా ప్రతిని ధులు మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్ మాట్లాడుతూ రైతుల కు అగ్రికల్చర్ వారిచే రావాల్సిన ఎరువులు, విత్తనాలు, అదేవిధంగా రైతు భరోసా కు సంబంధించి రైత భరోసా అప్లై చేయడానికి ఈ కేవైసీ గాని సకాలంలో చేస్తే రైతు నష్టపోకుండా పంట సకాలంలో తీసుకోవచ్చని తెలియజేశారు. నష్టపోకుండా పంట సకాలంలో తీసుకోవచ్చని తెలియజేశారు. స్పెషల్ ఆఫీసర్ పీవో మధుసూదన్, అగ్రికల్చర్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశు, గ్రామ రైతులు పాల్గొ న్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలం లో అన్ని రైతు సేవాకేంద్రాల పరిధిలో రైతన్నా మీకోసం కార్యక్రమం అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది నిర్వహించారు. రైతులకు ముఖ్య మంత్రి సందేశం వివరించడం జరిగింది. అప్ ద్వారా రైతులకు మార్కెటింగ్ అమ్మ కాల ధరల వివరాలు, వాతావరణం ముందస్తు సమాచార, వ్యవసాయం, అను బంధ శాఖల సబ్సిడీ వివరాలు తెలుసుకో వచ్చును అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండలం వ్యవసాయ అధికారి వెంకటర మణాచారి, ఎంపీడీఓ మునేప్ప, ప్రజా ప్రతి నిధులు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ బుక్కె కాలేనాయక్, టిడిపి సీనియర్ లీడర్ కుమార్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రామానుజుల రైతు సేవా కేంద్రం సిబ్బంది, అనుబంధ రంగాల సిబ్బందిని , ప్రజా ప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.

## రైతన్న-మీకోసం కార్యాచరణ ప్రణాళిక పై గ్రామసభలు

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని రైతు సేవ అన్ని రైతు సేవా కేంద్రాలలో మండల పర్యవేక్షణ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో గ్రామ సభలు నిర్వహించి ముఖ్యమంత్రి ప్రతి పాదించిన ఐదు పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవ సాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు మొదలగు అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశం అయినటువంటి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు పెట్టు బడి సహాయంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు ఆయా గ్రామ సభల్లో మాట్లాడుతూ 90% సబ్సిడీ ద్వారా బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాలు, ఉద్యాన రైతులకు చేయూత, పొలం పిలుస్తోంది. గ్రామ సభ తర్వాత ప్రగతిశీల రైతులతో కలిసి మూడు పంటల సీజన్ల( రబీ2025-26, ఖరీఫ్2026, రబీ 2026-27) కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమం లో మండల పర్యవేక్షణ అధికారులతో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రగతిశీల రైతులు, ఎఫ్ పి ఓ లు, ఎస్ హెచ్ జి లు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతన్న-మీకోసం కార్యాచరణ
# ప్రణాళిక పై గ్రామసభలు



**సంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మండల పర్యవేక్షణ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో గ్రామ సభలు నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించిన ఐదు పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు మొదలగు అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. అలాగే గౌరవ ముఖ్య మంత్రి ఉద్దేశం అయినటువంటి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సహాయంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు ఆయా గ్రామ సభలో మాట్లాడుతూ 90శాతం సబ్సిడీ ద్వారా బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాలు, ఉద్యాన రైతులకు చేయూత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రికరణ, పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం మొదలగు పథకాలపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. గ్రామ సభ తర్వాత ప్రగతిశీల రైతులతో కలిసి మూడు పంటల ఖరీఫ్2026, రబీ 2026 -27) కోసం కార్యాచరణ ప్రణా ళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షణ అధికారులతో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రగతిశీల రైతులు, ఎఫ్ పి ఓ లు, ఎస్ హెచ్ జి లు మరియు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి తెదేపా నాయకులు వినతి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలోని పలు సమస్యలను శాశ్వత పరిష్కారం చేయాలని తెదేపా నాయకులు బుధవారం మండల పర్యటనలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డికి వినతపత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. మహిళల ఉపాధి కోసం గార్మెంట్స్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, నూతన మార్కెట్ యార్డున ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని, ఉన్నత చదువులు కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పాత తహసిల్దార్ కార్యా లయానికి మర మ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేసి పాత కార్యాల యంలోని విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని. లేదా ఇటీవల నూతన నంగా నిర్మించిన గ్రామ సచివాలయంలో నాయకులు వినతి పత్రం అందజేసి త్వరతగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ గ్రామపంచాయతీ సర్పంచ్ భారతి చాంప్లనాయక్, హాస్పిటల్ కమిటీ అభివృద్ధి కమిటీ మెంబర్ బుట్టి నాగభూషణ నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజూ రెడ్డి, వనజ రెడ్డి, డీలర్ నరసింహులు తదితర నాయకులు ఉన్నారు.

# పేదలకు పట్టాలు ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్




**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ పొలంలో 183/ఏ సర్వే నంబర్ గత నాలుగు సంవత్సరాల నుండి అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొన సాగిస్తున్న పేదలకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పేదలతో పాటు సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి బుధవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. పేదలకు పట్టాలు ఇచ్చేవరకు పోరా డుతామని నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బొంతలపల్లి 183/ఏ లో గల నాలుగు ఎకరాల 28 సెంట్ల స్థలంలో భూ పోరాటం చేసి పార్టీ జెండాలు నాటి, పేద లకు గుడిసెలు వేపిం చామని అప్పటినుండి వారు అక్కడే నివాసం ఉంటూ టమోటా మండీలలో వ్యవసాయ కూలీలుగా కొంతమంది కార్మికులు పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పేద ప్రజలకు పట్టాలు మంజూరు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తూనే ఉంటామని లేనిపక్షంలో ఆందోళన కార్య క్రమాలు ఉధృతం చేసిన సాధించుకుంటున్నారు. ఇప్ప టికైనా అధికారులు అక్కడ నివాసం ఉంటున్న పేద ప్రజలను గుర్తించి వారికి పట్టాలు మంజూరు చేసి పేదలకు న్యాయం చేయాలని మండల కన్వీనర్ రెడ్డప్ప అధికారులను కోరారు. కదిరి పట్టణ సహాయ కార్యదర్శి హసన్, ఏఐటియుసి జిల్లా నాయకులు మధు నాయక్, లియాకత్ అలీ, సుగుణమ్మ, మండల నాయకులు చౌడప్ప, ఆనంద్ ,రవి, మురళి, రెడ్డప్ప, గిరిజన సంఘం నాయకుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమం కోసమే
# అన్నదాత సుఖీభవ

### ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు వర్తింపు
### టి. సదుం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి రైతుకు లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేలు నగదను ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందని టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని టీ . సదుం గ్రామ సచివాలయం నందు రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ తో పాటు టిడిపి నాయకులు హాజర య్యారు. మండల కన్వీనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పంటలు పండగ నష్టాలు అనుభవిస్తున్న రైతులు పంటలపై ఆసక్తి కోల్పోతున్నడంతో రైతులకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి సంవత్సరం 20,000 నగదును ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుం దన్నారు. ప్రస్తుతం రెండు విడుదులుగా రైతుల ఖాతాల్లో టు 14000 నగదును జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి రైతుకు వివరించాలన్న లక్ష్యంతో రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా రాయలసీమ రైతాంగానికి ముఖ్యం గా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో డ్రిప్, స్ప్రింగ్ క్లర్లు, సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నారని తెలియజేశారు. అలాగే సబ్సిడీతో ఉలవలు సైతం పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి రైతు ఉలవలను తీసుకొని ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కళ్యాణి, ప్రధానోపాధ్యాయుడు మురళి, పంచాయతీ చంద్రనాయక్, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున , సొసైటీ అధ్యక్షులు వెంకటరమణప్ప, బుగిడే చంద్ర, సోంపాలెం నాగభూషణం, బూత్ కమిటీ సభ్యులు రవీంద్రారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పులి మహేష్, సాంబ, ఇస్మాయిల్, నంజుండప్ప, సచివాలయ సిబ్బంది గణేష్ మణికంఠ రాజశేఖర్ , మల్లి కార్జున తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను పరిరక్షించాలి



**కదిరి, మేజర్ న్యూస్:** గిరిజన హక్కులు పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి కదిరి డివిజన్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి.రాంప్రసాద్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకునేది లేదు మైదానం ప్రాంతంలో గిరిజనులకు అన్యా యం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు హక్కుల సాధనకై ఉద్యమించాలని గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిత్యం కల్పించాలని రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని లక్షల మంది గిరిజనులకు కనీసం కూడు, గూడు, నీడలేక జీవిస్తున్నారు ఇప్పటికీ రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ లేక జీవితం కొనసాగుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనకు న్యాయం చేయాలని ఎస్టీలో ప్రధానంగా సుగాలి చెంచు, ఎరుకుల, యానాది నక్కల ఇలా అనేక జాతులు ఉన్నారు. వీరందరికీ సరైన సమానం ప్రాతినిథ్యం కల్పించాలని రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన ప్రాంతాలకు పరిమితం చేయడం వలస మైదానం గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం జరిగినది మా హక్కులను కాపాల్సిందిగా ఏ ప్రభుత్వం వచ్చినా గిరిజనులకు స్థితిని పట్టించుకోని పాపాలు పోలేదు. మా రిజర్వేషన్ కాపాడాల్సి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మై భారత్ ఆధ్వర్యంలో యువజన సంఘాలకు
# క్రీడా సామాగ్రి వితరణ



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ అనంతపురం ఆధ్వర్యంలో యువజన సంఘాలకు, మహిళా సంఘాలకు క్రీడా సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రామ్ ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయ మారుతి, యోగా గురువు మహేష్ బాబు, యువజన జాగ్రతి అధ్యక్షులు పి. వెంకటేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలని, అలాగే యువత ఉన్నతంగా ఎదగడానికి మేరా యువ భారత్ డిపార్ట్మెంట్ చక్కగా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. మేరా యువ భారత్ తరుపున అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కనుక ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొని తమ వంతుగా సమాజానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. యువజన సంఘాలు మహిళా సంఘాలు మై భారత్ అనుబంధంగా విస్తృతంగా సమాజానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఇచ్చిన క్రీడా సామాగ్రిని ఉపయోగించుకొని క్రీడలలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు కనపరిచిన యువతకు ప్రశంస పత్రాలను అందించి, ఉత్తమ యువజన సంఘాలకు, మహిళా మండళ్లకు క్రీడా సామాగ్రిని అతిథుల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమం లో ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, అంబరీష్, గోపి, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ధోని మరియు యువతీ యువకులు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పార్టీ కడదరకుంట గ్రామ పంచాయతీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కూడేరు మేజర్ న్యూస్:-** కడదరగుంట వైఎస్ఆర్సిపి పార్టీ కడదరగుంట గ్రామపంచాయతీ కమిటీ ఏకగ్రీవంగా బుధవారం కూడేరు మండల అధ్యక్షులు బైరెడ్డి రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.. గ్రామ అధ్యక్షులు గా అవిలిగొండ వెంకటేశు, ప్రధాన కార్యదర్శిలుగా యం ఓబుళపతి,యం శీనా,ఆచారి క్రిష్టా,జగన్, కార్యదర్శులుగా, ఓబుళపతి,కదిరిప్ప,శంకరయ్య,శివానంద,కమిటీ సభ్యులు: గా అవిలిగొండ రాము ఆంజనేయులు,పెద్దన్న,కృపా వర్మ,రాజు,రాజశేఖర్అనుబంధ విభాగం అధ్యక్షులు రైతు విభాగం అధ్యక్షులు: గావిగ్రిస్వామి ఎస్ సి సెల్ అధ్యక్షులు గా యం సంగప్ప,బీసీ సెల్ అధ్యక్షులు:గా,జనార్దన్ సోషల్ మీడియా అధ్యక్షులుగా కళ్యాణ్ విద్యార్థి విభాగం అధ్యక్షులు: సురేంద్ర,మహిళా విభాగం రమాదేవి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు రామచంద్ర నగేష్ నాగార్జున అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు లిడిరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో కడదరకుంట గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలో విశాఖ పోస్టర్ల ఆవిష్కరణ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని బస్టాండ్ సర్కిల్లోని ఎన్టీఆర్ కూడలి నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రజియా, గాయత్రి ల అధ్యక్షతన సిఐటియు ఆల్ ఇండియా మహాసభల కోరుతూ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు కొండా వెంక టేష్ లు మాట్లాడుతూ ఈ నెల31 వ తేదీ నుండి జనవరి 4 వ తేదీ వరకు విశాఖపట్నం లో జాతీయ మహాసభలు జరుగు తున్నాయన్నారు. 4 వ తేదీన పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభను జరుగును ఈ బహి రంగ సభకు సంఘ టిత అసంఘటిత కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ మహాసభలలో ప్రధాన అజెండా అంశాలుగా లేబర్ కోడ్లను రద్దు చేయాలి , బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధ రించాలి. గంజాయి , డ్రగ్స్, మద్యం పూర్తి స్థాయిలో రద్దుచేయాలని తదితర విషయాలను తదితర విషయాలని చర్చిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవి , స్థానిక నాయ కులు ఊటుకూరు కిష్టప్ప, అంగన్వాడీ వర్కర్లు , ఆశ వర్కర్లు



రజియా, గంగరత్న , అశ్విని, చిరు వ్యాపారులు నాగమణి, నాగలక్ష్మి, కళ్ళు గీత కార్మిక సంఘం రామకృష్ణ , చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు మాబు, నేసే నాగరాజు, సభ్యులు సంజీవప్ప , షబ్బీర్ , కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప, ఆటో డ్రైవర్లు నభీరసూల్ , సంజీవ, అంజి, నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం ద్వారా
# సమస్యలు పరిష్కరణ
## ఇంచార్జ్ తహసిల్దార్ రవి నాయక్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రైతన్నల సమస్యలను తక్షణమే పరిష్క రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతన్న మీ కోసం కార్యక్రమాన్నిచేపట్టిందని ఇంచార్జ్ తహసిల్దార్ రవి నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి లో వ్యవసాయ అధికారులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం ఎనలేని సేవలను అందిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రైతన్నల ఖాతాల్లో ఇప్పటికే జమచేయడం జరిగిందని, సబ్సిడీలో రైతన్నలకు అందిస్తున్న ప్రత్యామ్న పంటలును రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులకు పారదర్శ



కంగా పాలన అంది స్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతన్నలు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. మాజీ కన్వీనర్ శివారెడ్డి, మండల బీసీ అధ్యక్షులు కదిరి సాని దేవేంద్ర గౌడ్, సర్పంచులు, సచివాల సిబ్బంది రైతన్నలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ
# విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం
## ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా చెవిటి మిషన్లు పంపిణీ

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఆఫీస్ నందు ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ గారు మాట్లాడుతూ 1992 డిసెంబర్ 3వ తేదీన ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని, ఎప్పుడైతే పేద ప్రజలకు, దివ్యాం గులకు వారి కష్టాల్లో తోడుగా ఉంటూ వారికి బాసటగా ఉండడమే ఈ మానవ జన్మకు అర్థం పరమార్థం ఉంటుందని, ఈ ఉద్దేశంతోనే ఈరోజు 18 మందికి మొదటి దశ నందు చెవిటి మిషన్లో పంపిణీ చేయడం జరిగిందని. ఈ మిషన్లు ఒక్కొక్కటి 20 వేల రూపాయలని మొత్తం మెషిన్ల ఖర్చు సుమారుగా మూడు లక్షల రూపాయలు అని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా దివ్యాంగులకు భరోసాగా ఉంటామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి



హాజరైన వారికి భోజన సదుపాయం కూడా కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలు పుల మండలం ఎంపీడీవో నసీమా, ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ రఘురాం,తలుపుల మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ నాగ మధు సూదన్, తలుపుల మండల ఎంఈఓ, ఆర్డిటి ఏటిఎల్ లక్ష్మణ్, తలుపుల పంచాయతీ సెక్రెటరీ, దివ్యాంగులు సెక్రెటరీ శ్రీరాములు, జాయింట్ సెక్రెటరీ శ్రీన, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి



## 1వ రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి ఫలించింది. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 3.60కోట్లు దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈ మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు లేఖ పంపారు. జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. పురాతనమైన ఈ ఆలయానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణం చేయాలన్న కోరిక భక్తుల్లో కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దేవదాయ శాఖ దృష్టికి ఈ అంశాన్ని పలుసార్లు తీసుకెళ్లారు. గత అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆలయానికి రూ. 4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ. 3.60కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ కూడా పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## కిరికెర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభం

**హిందూపురం మేజర్ న్యూస్: -** రూరల్ మండల పరిధిలోని కిరికెర గ్రామపంచాయతీ వినాయక నగర్ లో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మాలధారణ అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం కొరకు అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు,ఈ సందర్భంగా రాయలసీమలోనే అతి పురాతనమైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కిరికెర లో వెలిసింది. గత 50 సంవత్సరాల క్రితం స్వర్గీయ పిలై గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమల సన్నిధాన గురువులచే ప్రతిష్టించింది.శబరిమల ఆచార ప్రకారం ఈ దేవాలయంలో పూజా కార్యక్రమాల నిర్వహించడం ప్రత్యేకత. నిత్య పూజలతో పాటు ప్రతి ఏడాది కార్తీక మాసం నుండి సంక్రాంతి వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ దేవాలయంలో దాతల సహకారంతో మాల ధారణ గావించిన అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం భోజనం(బిచ్చ) రాత్రి వేళలో అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ,దాతల సహకారం తో డిసెంబర్ 1 నుండి జనవరి 2 వరకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం దాతలు సహకారం తో పాటు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సడియప్పన్, గురు స్వామి జి టి స్వామి, మదన్ గోపాల్ రెడ్డి, వై ఎన్ మూర్తి, హరి, సూరి తదితర అయ్యప్ప స్వామి భక్తాదుల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## మండలం తాళ్ళుకెర పంచాయతీలో రైతులకు సబ్సిడీ తో ఉలువలు పంపిణీ

**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం తాళ్ళుకెర పంచాయతీలో సబ్సిడీ తో ఉలవలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు భీమరాజ్ బల్లె కట్టే ఈరన్న రమేష్ చిత్తప్ప,జయన్న,తిప్పేస్వామి,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పంచాయితీ రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డు అందుకున్న మైక్రోబయాలజీ విభాగంలోని ఎస్ఆర్ఎల్ మరియు వైరల్ లోడ్ లాబరేటరీలు

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 03:** అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు మైక్రోబయాలజీ విభాగంలో హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ మరియు వైరల్ లోడ్ లాబొరేటరీలకు 2025 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ల్యాబ్ సర్వీసులు నందు రాష్ట్ర స్థాయి ఉత్తమ ల్యాబ్ గా ప్రతిభా అవార్డు లభించింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గౌరవ సత్య కుమార్ యాదవ్ గారి చేతుల మీదుగా మైక్రోబయాలజీ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లు, స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ మరియు వైరల్ రోడ్ లాబరేటరీ ఇన్చార్జిలు డాక్టర్ హైమావతి మరియు డాక్టర్ శైలజ, టెక్నికల్ ఆఫీసర్లు డాక్టర్ పరిటాల అనురాధ మరియు డాక్టర్ నాగమణి ప్రశంసా పత్రం మరియు మేమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మైక్రో బయాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ బి శాంతి రెడ్డి గారికి మరియు మైక్రో బయాలజీ అధ్యాపకులకు, ఎస్ ఆర్ ఎల్ మరియు వైరల్ లోడ్ ల్యాబ్ సిబ్బంది డాక్టర్ అనురాధ,డాక్టర్ నాగమణి, దామోదర్, చంద్రమోహన్ , గురు ప్రసాద్ , నరేశ్ లకు అభినందనలు తెలిపారు. రాబోయే సంవత్సరం మరిన్ని విభాగాలలో ఉత్తమ అవార్డులు మన అనంత వైద్య కళాశాలకు వచ్చేలా ప్రతి ఒక్కరూ మైక్రో బయాలజీ విభాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కోరారు. అలాగే ఈ సంవత్సరం హెచ్ఐవి టెస్టింగ్ లేబరేటరీలకు ఎన్ఏబీఎల్ ప్రశంసా పత్రం అందడం గమనార్హం.



## హిందూపురం ను జిల్లాగా ప్రకటించాలి..

### - ఏ ఐ ఎం ఐ ఎం డిమాండ్!



**హిందూపురం మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా లో భాగంగా ఉన్న హిందూపురం ను జిల్లాగా ప్రకటించాలని ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తిహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు హిందూపురం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు మున్నా, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మున్నా డిమాండ్ చేశారు. హిందూపుర ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలను గౌరవించి, పరిపాలన సౌలభ్యం కోసం ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకువస్తున్నామని పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ డిమాండ్ ప్రస్తుత రాజకీయ, అభివృద్ధి సందర్భంలో ప్రాముఖ్యత సంతరించుకుంది.హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ గత దశాబ్దాలుగా కొనసాగుతోంది. టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఈ అంశంపై పలుమార్లు తాము విజ్ఞప్తి చేశామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయనే స్వయంగా అంబేద్కర్ సర్కిల్ లో జిల్లా కేంద్రం కావాలని నిరసన వ్యక్తం చేశారనీ అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం ఆంతర్యం ఏమిటని ఏఐఎంఐఎం పార్టీ నాయకులు ప్రశ్నించారు. పలు మార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి చేశామని. హిందూపురంలో పరిశ్రమలు, వాణిజ్యం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే ప్రజలకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.పుట్టపర్తి జిల్లా కేంద్రంగా ఉండటం వల్ల హిందూపుర ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. గతంలో అకిలపక్షం కమిటీ వంటి సంస్థలు కూడా హిందూపురం ను జిల్లా కేంద్రంగా చేయాలని వాదించాయి. గత వైసిపి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని మోసం చేసిందని అన్నారు, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం కూడా జిల్లా కేంద్రంగా ప్రకటించకుండా కాలయాపన చేస్తోందని అన్నారు, ఇది ఇలాగే కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎంఐఎం పార్టీ హెచ్చరించింది. హిందూపురం జిల్లా డిమాండ్‌ను ఏఐఎంఐఎం ప్రస్తుతం ప్రధానంగా ప్రచారం చేస్తూ, స్థానిక ప్రజల సమస్యలపై దృష్టి సారించింది.ఈ డిమాండ్ ప్రభుత్వం దృష్టిలోకి తీసుకురావడానికి ఏఐఎంఐఎం సభ్యులు కలెక్టర్లకు, ఇతర అధికారులకు వినతులు సమర్పిస్తున్నారు. హిందూపుర అభివృద్ధికి జిల్లా స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయాలు 2022లో 26 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పటికీ, హిందూపురను జిల్లాగా ప్రకటించలేదు. పుట్టపర్తి కేంద్రంగా చేయడం వల్ల స్థానికుల్లో అసంతృప్తి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌పై త్వరలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్థానిక నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ టౌన్ ప్రెసిడెంట్, మున్నా సీనియర్ నాయకులు, అజాద్ భాషా వైస్ ప్రెసిడెంట్, నూర్ అహ్మద్, షఫీ, షారుక్, నయజ్, షేక్ రిజ్వాన్, తౌఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ ఇండియన్స్ పేర్లతో బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని ఏం చేస్తున్నట్లు ?

**జూన్2024 నుంచి ఈమెయిల్ ఐడి, ఏ ఫోన్ నెంబర్లకు ఓటీపీ మెసేజ్లు ఎవరికి వెళ్తున్నాయి?. సెక్రెటరీలకే తెలియకుండా కొమరేపల్లికి జూన్ 2024 లో లాగిన్ ఎవరు తీసుకున్నారు? లాగిన్ ఇచ్చింది ఎవరు? ఏం అవసరం వచ్చింది?**






**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొమరేపల్లి గ్రామ సచివాలయంలో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్,విశాఖపట్నం, విజయవాడ,హైదరాబాద్ కు చెందిన రాష్ట్రాల ప్రజల పేర్లతో బర్త్ సర్టిఫికెట్లను ఎందుకు తీసుకున్నారో అంతుచిక్కడం లేదు. జూన్ 2024లో కొమరేపల్లి గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడిన తర్వాత ఏ ఒక్క సెక్రటరీల ప్రమేయం లేకుండా లాగిన్ ఎవరు ఇచ్చారు లాగిన్ ఎవరు తీసుకున్నారు ఈమెయిల్ ఐడి ఎవరిది ఫోన్ నెంబర్ ఎవరిది ఎవరికి ఓటీపీ మెసేజ్లు వెళుతున్నాయి ఎవరికి తెలియదు. ఇంతలో 3981 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి కానీ ఇందులో ఏ ఒక్క స్థానికుల పేర్లు కనబడటం లేదు. అగళి మండలంలో ఉమ్మడి పంచాయితీ అయిన రావుడి పంచాయతీని 2021 సంవత్సరంలో రెండు పంచాయతీలుగా విభజించారు కొమరేపల్లి పంచాయతీ కొత్తగా ఏర్పడిన తర్వాత కొమరేపల్లి గ్రామం,కొమరేపల్లి గొల్ల హట్టి, క రీదాసనపల్లి గ్రామం,క రీదాసనపల్లి గొల్ల హట్టి కదిరేపల్లి గ్రామం కదిరేపల్లి గొల్ల హట్టి గ్రామాలను మొత్తం ఆరు గ్రామాలను చేర్చారు. రావూడి పంచాయితీలో రావుడీ గ్రామం, ఆలూడి గ్రామం, కంబదపల్లి గ్రామం మొత్తం మూడు గ్రామాలు ఉన్నాయి. కొమరేపల్లి పంచాయితీలో మొత్తం జనాభా ఇప్పటికీ 2500 మంది జనాభా కలదు. కొమరేపల్లి పంచాయతీలో గ్రామ సచివాలయానికి భవనం లేకపోవడంతో కొమరెపల్లి,రావు డి పంచాయితీలు రెండు కలిపి రావు డి పంచాయతీ గ్రామ సచివాలయంలోనే జనన మరణ ధ్రువీకరణ పత్రాలు రిజిస్టర్ చేసి ప్రజలకు అందిస్తూ వచ్చారు. కొత్తగా కొమరేపల్లి పంచాయతీ ఏర్పడిన తర్వాత ఇక్కడ పనిచేసిన ఏ సెక్రటరీలు కూడా కొమరేపల్లి సచివాలయానికి లాగిన్ తీసుకోలేదు. ఇదే అదునుగా భావించి జిల్లా అధికారుల డి ఎం హెచ్ ఓ కార్యాలయంలోనే ఎవరికీ తెలియకుండా జూన్ 2024లో కొమరేపల్లి గ్రామ సచివాలయంలో పనిచేసే సెక్రటరీలకే తెలియకుండా పాస్వర్డ్,యూజర్ ఐడి,ఫోన్ నంబర్లతో లాగిన్ చేసుకొని 3981 జనన ధ్రువీకరణ పత్రాలను జారీ చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఐ పి అడ్రస్సు,ఏ ఇంటర్నెట్ సెంటర్లో, ఏ సిస్టం లో తీసుకున్నారో పసిగడితే ఆ అవినీతి అధికారి దొరకడం ఖాయమని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు కొమరేపల్లి పంచాయితీ సెక్రెటరీ మహేష్ లాగిన్ ను మార్పు చేసుకున్న తర్వాత కూడా గత నెల నవంబర్ 28 శుక్రవారం నుంచి డిసెంబర్ ఒకటవ తేదీ సోమవారం వరకు కొమరేపల్లి పంచాయతీ సి ఆర్ ఎస్ పోర్టల్ లాగిన్ కు సంబంధించి ఫార్గాట్ పాస్వర్డ్ మెసేజ్ స్ 2582 మహేష్ ఫోన్ నెంబర్ కు మరియు పంచాయతీ మెయిల్ అడ్రస్ కి ఓటి పి లు రావడం జరిగిందన్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జనన ధ్రువీకరణ పత్రాల జారీ లో అవినీతికి పాల్పడుతున్న ఆ అధికారులని పట్టుకొని శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని మండల ప్రజలు అధికారులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలి

### - ప్రజా సంఘాలు డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్: -** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హిందూపురం నియోజకవర్గం లోని రాచపల్లి, చలివెందుల, మలుగూరు, చర్లపల్లి, బాలంపల్లి, కొండూరు తదితర గ్రామాలలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బుధవారం పర్యటించి భూములు కోల్పోతున్న రైతుల వద్ద వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి 90% మంది నిరాకరిస్తున్నారు . కానీ ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేయదానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వం ప్రజాభిప్రాయాల కు భిన్నంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం మా వద్ద బలవంతంగా భూసేకరణ చేయాలని ప్రయత్నిస్తున్నారని మేము ఎట్టి పరిస్థితుల్లోనూ మా భూములను ఇవ్వబోమని ప్రజాసంఘాల నాయకుల వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రామ్ కుమార్ , రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చైతన్య గంగిరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, ఓ పి డి ఆర్ శ్రీనివాసులు, ఎస్ యు సి ఐ నాయకులు గిరి, రంగనాయకులు, రైతు సంఘం నాయకులు కాసిం, కార్మిక నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పులమితిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల పులమితి గ్రామంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఉపాధ్యాయులు, మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తీసి పోరని పేర్కొన్నారు, ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించవచ్చుని తెలిపారు, అదేవిధంగా మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎంఆర్సి కార్యాలయం నందు దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు నాయక్ వారితో మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు అమలవుతున్న కార్యక్రమాలు , సదరం సర్టిఫికెట్ యొక్క ఆవశ్యకత గురించి మరియు దివ్యాంగుల యొక్క హక్కులు మరియు గౌరవం గురించి అవగాహన కల్పించడం జరిగింది.



## హీరేహాళ్ లో వైసీపీ కి బిగ్ షాక్

### వైసీపీ నుంచి భాజపా లోకి చేరిన అసంతృప్తి వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భాజపా లోకి చేరిక

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** హీరేహాళ్ మండల వ్యాప్తంగా అసంతృప్తి వైసీపీ నాయకులు భాజపా లో కి బుధవారం చేరారు.. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సమక్షంలో వైసీపీ నుంచి భాజపా కండువా కప్పుకున్నారు.. పార్టీలో చేరిన వారిలో మండల ఎంపీపీ పవిత్ర, మాజీ కన్వీనర్ వన్నూరుస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిమ్మాలాపురం బసవరాజు, ఎంపిటీసీ సభ్యురాలు అనిత, సర్పంచులు ఓబుళాపురం మల్లికార్జున, కల్యం పుష్పావతి, జాజర కల్లు శ్రీనివాస్ రెడ్డి, నాగలాపురం సర్పంచ్ రాతింటి హనుమంత్ రెడ్డి, నాయకులు నాగరాజు, కల్యం సురేష్, లోకేష్, దాదాపు 50 మంది పైగా వైసీపీ నుంచి బాజపా లోకి చేరినట్లు నాయకులు తెలిపారు..

## రైతన్న మీకోసం వారోత్సవాలలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 03:** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వారోత్సవాల గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండల కేంద్రము నందు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో మాట్లాడుతూ రైతన్న మీకోసం ద్వారా రైతును లాభసాటిగా నడపడానికి తెలుగుదేశం మరియు ఎన్డీఏ ప్రభుత్వాలు ముందస్తు ప్రణాలికలు రైతు సేవా కేంద్రాల పరిధిలో తయారు చేస్తున్నామని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేసిన ఐదు సూత్రాలను క్లుప్తంగా వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగిల్ విండో ప్రెసిడెంట్ గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ దాదు,రైతు సేవా కేంద్రాల అధికారులు రైతులు మిగిలిన మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### రైతాంగ అభివృద్ధినే..

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రైతన్న మీకోసం కార్యక్రమం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** రైతే రాజు.. రైతు బాగుంటే దేశం, రాష్ట్రం బాగుంటుందని, ఆ దిశగా చంద్రబాబునాయుడు రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గోళ్లవారిపల్లి సచివాలయం వద్ద కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు రైతన్న మీకో సం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీమేరకు పియం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు ఖాతాలో సంవత్సరానికి 20,000 జమ చేయడం జరుగు తోందని పేర్కొన్నారు. ఇప్పటికే రెండు విడతలుగా రైతుల ఖాతాలలో రూ.14 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న లబ్ధితో ప్రతి రైతుకు స్వాంతన చేకూరినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగేనానాటికి తరలి పోతున్న వ్యవసాయ సాగు విస్తరించడానికి, వ్యవసాయాన్ని పరిశ్ర మగా తీర్చిదిద్దడానికి, గిట్టుబాటు ధర కల్పించడానికి, ఆధునిక సాంకేతిక విధానం, ఆధునిక పరికరాలు, గిట్టుబాటు ధర కల్పించడానికి మార్కెట్ సౌకర్యం, ప్రజల అభిరుచుల మేరకు నూతన వంగ డాలు సాగు చేయడానికి ప్రభుత్వం




పలు చర్యలు చేపట్టిందని, రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించడానికి సబ్సిడీ ధరలపై ఎరువులు, క్రిమిసం హారక మందులు, నాణ్యమైన విత్తనాలు అందివ్వడం జరుగుతుందన్నారు. రైతాంగ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సమ స్యల పరిష్కారం, సూచనలు సలహాలు అందివ్వడానికి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింద న్నారు. అనంతరం రైతులకు కరపత్రాలను అందించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కె. రమ ణారెడ్డి, రెడ్డప్ప రెడ్డి, రవీంద్రారెడ్డి, జియావుల్లా, బాలకృష్ణ నారాయణ రెడ్డి, ఖాన్, రామిరెడ్డి శంకర్ రెడ్డి, నరసిం హారెడ్డి, బావాజీ, రహమతుల్లా, హుస్సేన్, కుల్లా యప్ప, శంకర, వీఆర్వో రఘు స్వామి, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ నాయక్ , వెటర్నరీ అసిస్టెంట్ బాబా, రైతులు పాల్గొన్నారు.

## ఈతోడు నూతన గ్రామ సచివాలయం ప్రారంభం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈతోడులో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి పరిపాల నను ప్రజల ఇంటి ముందుకు తీసుకు రావడం గ్రామ సచివాలయాల లక్ష్యమని తెలిపారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్ల పంపిణీ, రేషన్ కార్డులు, గృహాల మంజూరు, ఆదాయ సర్టిఫికేట్లు వంటి సేవలు ప్రతి అర్హత గల కుటుంబానికి పార దర్శకంగా చేరేలా పని చేయాలన్నారు. ప్రజలకు సేవలందించ డమే సిబ్బంది ధ్యేయమై ఉండాలని సూచించారు. గ్రామ సచివాలయాలు స్పందన శీలత, వేగవంతమైన సేవలందించే నూతన పాలనా వ్యవస్థగా నిలుస్తున్నాయని అన్నారు. అధికా రులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు మరింత చేరువ కావాలని, సమస్యలు వచ్చినప్పుడు తక్షణమే స్పందిం చాలని పిలుపు



నిచ్చారు.ఈకార్యక్రమంలో ఏవో రామానాయక్, డిప్యూటీ ఎంపీడీవో మురళీ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణం కోటిరెడ్డి, సుంకర మురళి, ఉపేందర్ రెడ్డి, రఘు, కిష్టప్ప, ప్రసాద్ రెడ్డి, చంద్ర, మాధవరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, దర్శప్ప, సోమశేఖర్, సర్పంచ్ కృష్ణారెడ్డి, నాగేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రసాయన పద్ధతులను తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలి

**మడకశిర,మేజర్ న్యూస్:** మండలం లోని ప్రతి రైతు రసాయన పద్ధతులను తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ డాక్టర్ సరోజినీ దేవి తెలిపారు. స్థానిక పట్టణంలోని రైతు సేవా కేంద్రంవద్ద బుధవారం రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ డా. సరోజినీ దేవి, ప్రొఫెసర్లు, అనంతపురం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు భాస్కర్ రావు, లక్ష్మణ, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, ప్రకృతి సేద్యం టీం లీడర్ రమేష్, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి రైతు సేవ కేంద్రానికి ఐదు సూత్రాల అమలును అదేవిధంగా నీటి భద్రత , డిమాండు ఆధారిత పంటల సాగు , వ్యవసాయం లో నూతన సాంకేతికత (అగ్రి టెక్), ఫూడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు వారు వివరించారు.. ప్రస్తుత పంట విధానంలో ఉన్న సాగు సమస్యలను గుర్తించి ప్రత్యామ్నాయ పంట విధానాన్ని సూచించడం మరియు మంచి లాభదాయకమైన ధరలను పొందే సవరించిన పంట విధానాన్ని రైతులకు వారు సూచించారు.. వేరుశనగకు బదులుగా మొక్కజొన్న, కంది, ఆముదం, రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి డిమాండు ఉన్న పంటలను సాగు చేయాలని, పంటల యాజమాన్యంలో



పాటించవలసిన మేలైన యాజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. ఇండి గ్యాప్ (మేలైన యాజమాన్య పద్దతుల ఆచరణ) సర్టిఫికెట్ ద్వారా మార్కెట్ లో అధిక ధర పొందవచ్చని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని వారు తెలిపారు.. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచడం వలన భూసారం పెరుగుతుందన్నారు.. ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం ధృవీకరణ మరియు పంట వైవిధ్యీకరణ 'విస్తీర్ణ విస్తరణ పై రైతులతో చర్చించారు. 2025-26 రబీ, 2026 ఖరీఫ్ మరియు 2026-27 రబీ - ఈ మూడు సీజన్లకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘాల అధ్యక్షులు, మెంబర్లు, స్థానిక నాయకులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి సేద్యమ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనారు.

### రైతు సేవా కేంద్రాలలో

## రైతన్న మీకోసం కార్యక్రమం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా అమలు చేస్తున్న పంచ సూత్రాల గురించి వివరించారు.అదేవిధంగా కాలానుగుణంగా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అధిక దిగుబడులను ఇచ్చే పంటలతో పాటు సేంద్రియ వ్యవసాయాన్ని చేయాలని,ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత



సుఖీభవ,90 శాతంతో అందిస్తున్న డ్రిప్పు స్ప్రిన్లర్ల పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా పట్టు పరిశ్రమ,వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నార్పల మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం లో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి సి. చెన్న వీరస్వామి, పశు వైద్యాధికారి సాయి సుప్రజ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక శిబిరంలో వ్యవసాయ శాఖతోపాటు పశుసంవర్ధక శాఖ పాల్గొనటం గమనార్హం. ఈ కార్యక్రమంలో పంటల నిర్వహణ ఎరువుల, సరైన వినియోగం, పురుగుమందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్షలు, ప్రభుత్వ పథకాల అవగాహన వంటి అంశాలతో పాటు పశు సంపద, ఆరోగ్యం, పశువుల పోషణ, టీకాల ప్రాధాన్యం, పశువైద్య సేవలు వంటి విషయాలపై అధికారులు రైతులకు పలు సూచనలను అందజేశారు. శిబిరానికి హాజరైన రైతులు పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రత్యేకించి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మైక్రో న్యూట్రియంట్ సబ్సిడీ ఫామ్ మేకనైజేషన్ పశు బీమా పాల ఉత్పత్తి పెంపు చర్యలు వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను మరియు ప్రయోజనాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం సమయానుకూలంగా ఎరువులు మరియు పురుగు మందులను వినియోగించడం అలాగే పంటల రక్షణ చర్యలను ముందుగా చేపట్టడం వలన దిగుబడులు పెరుగుతాయని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. పశువుల ఆరోగ్యం మెరుగుగా ఉండాలంటే క్రమం తప్పకుండా టీకాలను, సరైన మినరల్స్ అండ్ ఫీడ్ మెరుగైన జాతుల ప్రోత్సాహకం పశు బీమా వంటి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి పశుపాలకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు

## ఎం టి ఎస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి..

### ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎంటీఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ ప్రాతిపదికన పూర్తి వేతనాలు చెల్లించి న్యాయం చేయాలని ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు డిమాండ్ చేశారు. బుధవారం కనేకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్న అనంతరం ఉపాధ్యాయుల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ.. 98 డీఎస్సీ, 2008 డీఎస్సీ ఎం టి ఎస్ ఉపాధ్యాయులు ఎంతో సర్వీస్ కోల్పోయి చాలా ఆలస్యంగా నియామకాలు పొందారు అయినప్పటికీ వారికి పూర్తి వేతనాలతో కూడిన నియామకాలు కాకుండా మినిమం టైం స్కేలు ప్రాతిపదికన నియమించడం, 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు పెంచకపోవడం వలన అనేక మంది రెండు మూడు సంవత్సరాల సర్వీసుకి రిటైర్ అయిపోతున్నారు ప్రభుత్వం వారు పడుతున్న ఇబ్బందులను జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో ఎంటీఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ ప్రాతిపదికన జీతాలు చెల్లిస్తూ.. పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు ఏపీ పక్షాన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనేకల్ మండల అధ్యక్షులు కిరణ్ బాబ్జి నాయక్ మృత్యుంజయ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కోడిపల్లిలో ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కోడిపల్లి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు రైతులకు కూటమి ప్రభుత్వం ద్వారా పట్టు పరిశ్రమ, పాడు పరిశ్రమ, పంటల రోగ నివారణలు గురించి సలహాలు సూచనలు తెలియజేశారు, అదేవిధంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గురించి వివరించారు, ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం తెలియజేస్తున్న ఐదు సూత్రాలను పాటించి అధిక దిగుబడులు తీసుకురావాలన్నారు, అలాంటప్పుడే ఆర్థికంగా ఎదుగుతారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జెడి శోభారాణి, ఏడి రాజు, స్థానిక మెడికల్ చిరంజీవి, ఏఎస్ఓ చంద్రమోహన్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ప్రశాంతి, టిడిపి ఎంపీటీసీ గంగాధర్, పార్లమెంట్ బీసీ సెల్ నాయకుడు నాగరాజు, కొత్తపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ 2 సినిమా ఘన విజయం సాధించాలని అరుణాచలంలో బాలయ్య అభిమానులు గిరిప్రదక్షిణ



**హిందూపురం మేజర్ న్యూస్:** - స్థానిక ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 సినిమా భారీ అంచనాలతో ఈనెల 5 వ తేదీ విడుదల కానున్న సందర్భంగా ఈ చిత్రం ఘన విజయం సాధించాలని బాలయ్య అభిమానులు బుధవారం తమిళనాడు రాష్ట్రంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం అయినటువంటి అరుణాచలం లో సినిమాకు సంబంధించిన బ్యానర్ పట్టుకొని గిరి ప్రదక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం సీనియర్ నాయకులు మంగేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. శివయ్య ఆశీస్సులు బాలయ్య బాబు మీద మెండుగా ఉండాలని, అఖండ 2 చలన చిత్రం ఘన విజయం సాధించాలని అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుసూదన్, నాగరాజు, అంజి, చౌడప్ప, చంద్ర ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరిక

### సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో బుధవారం బీజేపీలోకి చేరారు. చేరిన వారిలో ఎంపీపీ పవిత్ర వన్నూరుస్వామి, సర్పంచ్ లు కల్యం పుష్పావతి, జాజరకల్లు శ్రీనివాస్ రెడ్డి, నాగలాపురం హనుమంతరెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, కాదలూరు ఎంపీటీసీ అనిత తో పాటు వన్నూరుస్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, కల్యం నాగరాజు, సురేష్ యాదవ్, మంజునాథ తదితర ముఖ్యనాయకులు మరియు యువకులు ఉన్నారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ సైనికుల్లా కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు దయాకర్ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, లక్ష్మీప్రసన్న, రాష్ట్ర కార్యదర్శులు సందిరెడ్డి శ్రీనివాసులు, మేకల హనుమంతరావు పాల్గొన్నారు.

## లేపాక్షిలో రైతన్న మీకోసం కార్యక్రమం..



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలోని స్థానిక అగ్రికల్చర్ కార్యాలయం వద్ద రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న పథకాల గురించి మొదట అధికారులు తెలియజేశారు ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ ద్వారా ఇతర జిల్లాలో పాల్గొన్న కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు అధికారులు మాట్లాడుతూ ప్రతి రైతు అధిక దిగుబడి వచ్చే పంటలను వేయాలని అలాంటప్పుడే రైతు ఆర్థికంగా ఎదుగుతారని పేర్కొన్నారు, అదేవిధంగా మన ప్రాంతంలో ఏ పంటలు పండుతాయి అనే వాటిపై దృష్టి సారించి అలాంటి పంటలనే మొదట రైతులు వేయాలని తెలిపారు ప్రతి రైతు తమకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మా దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు, ముఖ్యంగా రైతులు ఐదు సూత్రాలను పాటించాలని అలాంటప్పుడే ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి వస్తున్న మద్దతుల గురించి రైతులకు వివరించారు దీంతోపాటు పాడి రైతులకు అందిస్తున్న పథకాలను కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, అగ్రికల్చర్ అధికారులు, ఎంపీడీవో నరసింహమూర్తి, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, గలిబి పల్లి శివశంకర్ , గోవిందు, ఆదినారాయణ, గోవిందరెడ్డి, తిప్పారెడ్డి, గంగాధర్, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మహిళా మృతి

### - ఆర్థిక సాయంగా 5వేల రూపాయల అందచేత.



**మడకశిర,, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని మైనగానిపల్లి గ్రామానికి చెందినటువంటి నాగమ్మ అనే మహిళ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ అక్కడకు చేరుకొని మృతురాలి కుమారుడైన మంజునాథ్ కు వ్యక్తిగత సహాయంగా 3000 రూపాయలు మరియు బలిజ సంఘం సభ్యులు తమ వంతుగా 2,000రూపాయలు మొత్తం 5000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం తో పాటు భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ లక్ష్మీకాంతప్ప, కిష్టప్ప, చిత్తయ్య,నాగేంద్రప్ప, గోపాల్ రంగధామరాజు, మంజునాథ్, బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం

### సర్పంచ్ నాగరాజు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మద్దిమడుగు సర్పంచ్ నాగరాజు అన్నారు. బుధవారం మండలం పరిధిలోని మద్ది మడు గు గ్రామంలో మండల వ్యవసాయ అధికారు లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ముఖ్య అతిథి గా మద్దిమడుగు సర్పంచ్ నాగరాజు పాల్గొ న్నారు. ప్రభుత్వం నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలిసి రైతన్న సేవలో ప్రభు త్వం చేస్తున్న కార్యక్ర మాలనువివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతన్నలకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికీ రెండుసార్లు ఇచ్చిన హామీ మేరకు రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిం దని, కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నియో జకవర్గంలో రైతన్నలకు అండగా నిలబడి అభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యానపంటలకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలను సబ్సిడీ తో అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## రైతులకు.. వ్యవసాయ అధికారులు

# అందుబాటులో ఉండాలి

**-పంటల తెగుళ్లు, మంచిదిగుబడిల కోసం సలహాలు సూచనలు అందించాలి**

**- రైతన్నా-మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు పిలిస్తే పలికే విధంగా వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద వర్క్ షాప్ నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం గత ఏడాదిన్నరగా అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఇప్పటి వరకు ఎంత సాయం అందిదన్నది వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ ప్రాంతంలో రైతు పంటల సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఏ పంట వస్తే ఎంత లాభం వచ్చింది.. నష్టం జరిగితే ఎంత మేర ఉంది.. ఇలాంటి అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల చెప్పే అంశాలను బట్టి వచ్చే ఖరీఫ్, రబీ సీజన్లకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతు రాజుగా ఉండాలని.. ఎక్కడా నష్టపోకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే లక్ష్యమన్నారు. చీనీ పంటకు తెగుళ్లు వచ్చి.. తొలిగించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏదైనా వైరస్ ప్రారంభ సమయంలోనే అధికారులు, శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేస్తే ఇలా నష్టం జరిగే అవకాశం ఉండదన్నారు. గత ఏడాది టమోట పంట ఎక్కువ మంది రైతులు సాగు చేయడం వలన గిట్టుబాటు ధరలు దక్కక నష్టపోయారన్నారు. ఇప్పుడు పంట ఎక్కువగా ఉండటం వలన ధరలు పలుకుతున్నాయన్నారు. ఈసారి అరటికి కూడా ధరలు లేకపోవడం బాధాకరమని.. రైతులు పంటలు సాగు చేసే ముందే ఒక ప్రణాళిక ఉండాలన్నారు. అధికారులు కూడా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఒక పంట సాగు చేస్తే.. దిగుబడి సమయానికి ధరలు ఎలా ఉండొచ్చన్నది కూడా రైతులకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి విధానం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు అధికారుల వైపు నుంచి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. రైతులు తమ ఆలోచనలు పంచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్, రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సిమెంట్ లారీలు ఢీ.. ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని సుందరయ్య కాలనీ సమీపంలో కదిరి హిందూపురం ప్రధాన రహదారిపై బుధవారం ఉదయం రెండు సిమెంట్ లారీలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ సమాజంలో డ్రైవర్లు మోషన్, గంగరాజు లకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ మోషన్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో స్థానికులు అతనిని బయటకు తీయడం జరిగింది. పోలీసులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి గాయ పడిన ఇద్దరు డ్రైవర్లను 108 వాహనం ద్వారా చికిత్సల కోసం 10 ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన వైఎస్ఆర్ సిపి నాయకులు నబి రసూల్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి అనంతపురం రూరల్ మండలం నాయకులు నబి రసూల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నబి రసూల్ ను మాజీ సీఎం వైఎస్ జగన్ అన్న బాగున్నారా.. అంటూ ఆప్యాయంగా .. పలకరించారు. పార్టీ కోసం బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి ఆధ్వర్యంలో మెలవాయి పంచాయతీ కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర కుంచి,వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మడకశిర అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ హరి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన ఘనా జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం విత్తన శుద్ధి తయారీ విధానం గురించి వారు రైతులకు అవగాహన కల్పించారు. ఈఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా..

# వైకల్యాన్ని జయించి ప్రజలసేవకు అయన జీవితం అంకితం..

**అన్నదాతలు సామాన్య ప్రజల కష్టాలపై ఎన్నో పోరాటాలు ధర్నాలు, రాస్తారోకోలు...**

**నిరుత్సాహం చెందకుండ ముందుకు సాగుతున్న వికలాంగుడు పెద్దన్న**

**కూడేరు మేజర్ న్యూస్:-**
**సమాజంలో చిన్న చూపు వివక్షతకు గురవుతున్న వికలాంగుల హక్కుల సాధనే శ్వాసగా పెద్దన్న ప్రస్థానం సకలాంగులకు సైతం స్ఫూర్తిదాయకం. వైకల్యాన్ని జయించి ప్రజా సేవకు అంకితమవుతూ దివ్యాంగుల తరపున మాత్రమే కాకుండ ఆపదలో ఉన్న అన్నదాతలు కష్టాల్లో ఉన్న సామాన్యుల పక్షాన ఎన్నో పోరాటాలు ధర్నాలు రాస్తారోకాలు చేస్తూ అలుపెరగని పోరాట దీక్షతకు నిదర్శనంగా నిలిచాడు. వికలాంగుడు పెద్దన్న.నేడు వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తో ప్రత్యేక కథనం.**

కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన నారాయణమ్మ భర్త లేట్ సుబ్బన్న ల కుమారుడు వికలాంగుడుపెద్దన్నచదువుకునే రోజుల నుంచే సమాజ సేవకు శ్రీకారం చుట్టారు. ఓవైపు వికలాంగుల సమస్యలపై పోరాటం చేస్తూనే మరోవైపు ప్రజా సేవ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గ పాల్గొంటూ వచ్చారు. బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడం.. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సంగమేశ్వర రథోత్సవం సందర్భంగ భక్తులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం.ప్రకృతి ప్రక్రోపానికి.ప్రభుత్వాల అలసత్వానికి గురై నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని పోరాటాలు ధర్నాలుచేయడం వికలాంగుల పింఛన్ల కొరకు దీక్షలు చేయడం.అర్హులైన వారికి రేషన్ కార్డులు ట్రై సైకిల్ పంపిణీ చేయడంతోపాటు. పోలియో బారిన ఎవరు ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతో పలు అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తుండడం విశేషం.

### అంచలంచెలుగ రాష్ట్రస్థాయికి ఎదిగిన వికలాంగుడు పెద్దన్న..




తన విద్యార్థి దశ నుండి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు సమాజంలో పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలో ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు ఎన్నోఉద్యమాలుచేపట్టిమంచి ప్రజలలో మమేకమై గుర్తింపు పొందాడు. వికలాంగుడైన సమాజ సేవలో మంచి గుర్తింపు పొందిన పెద్దన్నను పలువురు స్వచ్ఛంద సంస్థలు రాజకీయనేతలు అధికారులు ప్రజలు ప్రశంసించారు. అంచలంచలుగ గ్రామస్థాయి నాయకుడు నుండి మండల జిల్లా రాష్ట్రస్థాయి నాయకుడిగ వికలాంగుడు పెద్దన్న ఎదిగారు.

### వికలాంగుల పక్షాన వీరోచిత పోరాటం..

ప్రజల సంక్షేమ కార్యక్రమాల్లో ముందడుగు వేస్తూ వికలాంగులకు స్కాలర్షిప్స్ ఇప్పించడం హాస్టల్లో చేర్పించడం స్కూళ్లల్లో చేర్పించటం వారికి బస్సు పాసులు ఇప్పించడం ట్రైన్ పాస్ లు సదరం సర్టిఫికెట్లు ఇలాంటి వాటితోపాటు పెన్షన్ల కోసం ధర్నాలు చేస్తూ పెన్షన్లు అధికారులతో మాట్లాడి మంజూరు చేయించడం. మ్యారేజి ఇన్సెంటివ్ ఇప్పించడం సకలాంగుల విద్యార్థులకు భీమా వంటి వాటిలో సహకారం అందించడం విద్యార్థులకు ఆట లు పోటీలు నిర్వహించడం రైతులకు పంట నష్ట పరిహారం కోసం ఇన్పుట్ సబ్సిడీ కోసం ఇన్సూరెన్స్ల కోసం ఇలా ఎన్నో రకాలుగ ప్రజల పక్షాన ఉండిపోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్నపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.



**ప్రజా సేవకు వైకల్యం అడ్డు కాదు.. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..**

విద్యార్థి దశలోనే ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఎక్కువగ ఉండేదని అందుకే నేను వికలాంగుల కొరకు వారికున్న సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి ఈనాడు వికలాంగులు కూడ సమాజంలో తలెత్తుకు తిరిగే విధంగ వారిలో ఉన్నటువంటి ఆత్మనుణ్యత భావాన్ని పోగొట్టి ఏ ఒక్క వికలాంగుడు కూడ నిరుస్తాహపడకుండ ధైర్యంగ నిలబడగలిగే విధంగా వారికోసం పనిచేశానని పెద్దన్న పేర్కొన్నారు. అదే సందర్భంలోనే రైతులు పడుతున్న కష్టాలపై సమస్యల పైన పోరాటాలు చేశానని విద్యార్థిని విద్యార్థులు పడుతున్న కష్టాలపై వారికున్న సమస్యల పైన వారి కోసం పనిచేశానని వృద్ధులు వితంతులు వారికున్న సమస్యల పైన పోరాటం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేసిన వాటిలోనే చాలా సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా ప్రజల కోసం సేవ చేస్తే ప్రజలకున్న కష్టాలు పాలుపంచుకునే దానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరు కూడా సేవ చేసే దానికి ముందుకు రావాలని పెద్దన్న అన్నారు. అలాగే స్థానిక మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థి విద్యార్థినీలకు దాదాపు 950 బాలల బీమాను తన సొంత డబ్బులతో జమ చేయడం జరిగినది,వైకల్యం ప్రజా సేవకు ఎన్నడు అడ్డు కాదని పెద్దన్న పునరుద్ఘాటించారు.

# రేపు శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 03:** మండల పరిధిలోని శైవ క్షేత్రమైన హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూల రథోత్సవానికి విద్యుత్ దీపాల అలంకరణలతో అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేసినట్లు ఈవో నరసింహారాజు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ మరియు గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు. వారు మాట్లాడుతూ పూల రథోత్సవానికి మరియు లక్ష దీపోత్సవానికి టిటిడి పాలక మండలి సభ్యులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఉదయకాలమే సుప్రభాత సేన వివిధ రకాల అభిషేకములు మహా మంగళహారతి నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. ఏ విధంగా పరిసరాల ప్రాంతం నుంచి వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలను సమకూర్చాలని టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మరియు ఎటువంటి పూలరతాన్ని నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. లక్ష దీపోత్సవాన్ని పూలరతాన్ని, భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి క విజయంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మరియు లక్ష దీపోత్సవం సందర్భంగా వివిధ రకాల వీరగాస నృత్యం వివిధ రకాల డప్పు వాయిద్యాలతో, పౌరాణిక నాటిక, హిందూ సమాజం కోసం హారిక మంజునాథ ద్వారా హిందూ ధార్మిక వాటి గురించి ప్రసంగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, మాజీ మాజీ సర్పంచ్ కుమారస్వామి, జై తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పజ్జ, గొల్లమరనపల్లి రామచంద్రప్ప, జయ కుమార్, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సీనియర్ నాయకుడు తిమ్మే గౌడ తదితరులు తెలియజేశారు.

# మ్యుటేషన్ చేయాలంటే 38000 అందించాలి

### నార్పల మండల కేంద్రంలో
### విఆర్వో యథేచ్ఛగా రైతుతో డిమాండ్
### దుమారం రేపుతున్న వీఆర్వో ఆడియో







**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండలం తహసిల్దార్ ఆఫీసులో ఓ వీఆర్వో భూమి మ్యూ టేషన్ కోసం తన వాటాగా 38000 డిమాండ్ చేస్తున్న ఆడియో లీక్ అవడం బుధవారం రెవెన్యూ శాఖలో పెద్ద దూమారం లేపింది. వివరాల్లోకెళ్తే.. నార్పల మండలం దుగుమర్రి గ్రామంలో సర్వేనెంబర్ 90-2లో 6.56,3.24 విస్తీర్ణం లో, మల్లయ్య కొడుకు అసిత్తు నుండి తన అన్న కుమారుడు (నారాయనప్ప కొడుకు) నాగార్జున 6 సం ల క్రితం అగ్రిమెంట్ ద్వారా కొనడం జరిగింది.అయితే మ్యూటిషన్ ద్వారా చేయిస్తానని 5 నెలలైనా వీఆర్వో వెంకోబారావు 10 వేలు తీసుకొని పని చెయ్య లేదు. విసిగివేసారిన రైతు సరాసరి తాసిల్దార్ తో కలసి వేడుకోగా ఫైల్ పై సంతకం పెట్టి మ్యూటేషన్ చేపించుకోమని తెలపడంతో రైతు నాగార్జున వీఆర్వో సంతకం కోసం వెంకోబారావును కోరాడు. అయితే తనను కాదని సరాసరి తాసిల్దార్ వద్దకు వెళ్లడంతో గుర్రుమన్న వీఆర్వో తన లెక్క అక్షరాల 38,000 ఆర్ ఐ, తాసిల్దార్లకు ఏమిచ్చుకుంటావో ఇచ్చుకో నాకు సంబంధం లేదు నాకు మాత్రం 38,000 ఇవ్వాల్సిందేనని కరాకండిగా తేల్చి చెప్పడం విడ్డూరంగా ఉంది. తనకు 38,000 చేరితే రేపే నీ పని పూర్తి చేస్తానని నిజాయితీగా చెప్పడం కొసమెరుపు. ఈ ఆడియో రికార్డ్ లీక్ కావడంతో తెప్పరిల్లిన తహసిల్దార్ హుటాహుటిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ వీఆర్వో పెంకోబరావు ఆడియో లో తన పేరు వాడుకున్నారని తనకు ఎలాంటి సంబంధం లేదని తప్పుకునే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా తన కార్యాలయంలో పనిచేసే ఏ ఇతర వీఆర్వోలు డబ్బులు డిమాండ్ చేసిన తనకు సంబంధం లేదని సరాసరి తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు అంటే ఇన్ని రోజులు జరిగిన పనితీరును ప్రజలు ఈ వ్యవహారం బయట పడిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి తనకు సంబంధం లేదని తెలపడం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు ఉందని పలువురు గుసగుసమంటున్నారు. అవినీతికి సంబంధించి ఎలాంటి వ్యవహారాలైనా తన కార్యాలయంలో జరగకుండా చూసుకోవడం ఉన్నతాధికారిగా తహసిల్దార్ బాధ్యత అయితే ఇన్ని రోజులు తన బాధ్యతను విస్మరించి పని చేశారా లేక ఈ అవినీతిలో పాలుపంచుకున్నారా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. సాధారణంగా ఏదైనా కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కార్యాలయ ఉన్నతాధికారి కనుసన్నల్లో నడుచుకోవడం పరిపాటి. అంతేకాకుండా వారి పనితీరును బట్టి ఉద్యోగరీత్యా ఎన్నో కార్యకలాపాలు నడుస్తూ ఉంటాయి. ఉన్నతాధికారి తన సిబ్బందిపై నమ్మకంతో సంబంధిత డాక్యుమెంట్లను చూసి ఫైళ్లపై తన హోదాకు సంబంధించిన సంతకాలను చేయాల్సి ఉంటుంది. అలాంటిది వీఆర్వో బాగోతం బయటపడడంతో ఈ వ్యవహారంలో తనకు సంబంధం లేదని తెలపడం తహసిల్దార్ ఈ సమస్యనుండి బయటపడే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. నిజంగా తహసిల్దార్ కు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కు సంబంధం లేకపోతే ఇప్పటికే ఆర్ ఐ కి 10,000 ముట్టి చెప్పినట్టు ఆడియోలో బయల్పడడం నిజం కాదా? అన్న కోణంలో విచారిస్తే వీఆర్వో తో పాటు ఆర్ఐ,తహసీల్దారులు పంచుకున్నారా లేదా అన్న విషయం బయట పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజా వైద్యం .. ప్రజల హక్కు

-మెడికల్ కాలేజీలా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం

- జిల్లా మేధావుల సంఘం అధ్యక్షులు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్సీపి మేధావుల సంఘం అధ్యక్షుడు రాజ్యం రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఉద్యమంలా సాగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం. బుక్కపట్నం మండల కేంద్రం తేరు కూడలి నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్య విద్యను దూరం చేస్తూ ప్రైవేటుపరం చేయాలనే దురాలోచనతో గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన 17 మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలలో పిపిపి విధానంలో ప్రైవేటు వ్యక్తుల చేతిలో కట్టబెట్టి రాష్ట్ర ప్రజానీకానికి తీరని అన్యాయానికి వడిగెట్టె కార్యక్రమాన్ని ఎంత మాత్రం సహించబోమని దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తూ ప్రజల మద్దతు కూడగడుతూ ప్రభుత్వం మెడలు వంచి వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పూర్తి చేయాలని వైసిపి ప్రజల పక్షాన పోరాడుతూ అధికార పక్షాన్ని డిమాండ్ చేస్తూ ఉంది అని ఆయన ప్రజలకు తెలియజేయడం జరిగినది. కూటమి ప్రభుత్వం పాలన అంటేనే అబద్ధం, మోసం, దగా, కల్తి వ్యవహారంగా మారిపోయిందని సూపర్ సెక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా లక్షల కోట్ల అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజానీకానికి తీరని అన్యాయం ఈ కూటమి చేస్తుందని ఆయన ప్రభుత్వ అవినీతి పాలనను తూర్పారబట్టారు. గత 16 నెలల కాలంగా రాష్ట్రంలో రెడ్బుక్ పాలన తప్పితే ప్రజా సంక్షేమ పాలన కానరావడంలేదని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ప్రభుత్వంపై ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ప్రజలందరూ కూడా కోటి సంతకాల కార్యక్రమానికి తమ పూర్తి మద్దతును అందజేస్తూ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం కాకుండా కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆయన ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్సీపి మేధావుల సంఘం అధ్యక్షులు రాచాం రెడ్డి భాస్కర్ రెడ్డి బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి. మండల కన్వీనర్ పల్లగొర్ల కేశప్ప. ఎంపీటీసీ రత్నాకర పతంజలి. నాయకులు చిత్రా నారాయణస్వామి. డైనమిక్ లీడర్ గొర్ల రవికుమార్. రాయదుర్గం పవన్ కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్...



**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి మండల జి ఎస్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎంపీడీవో గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎంపీడీవోకు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎంపీడీవో ఆయనతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాలు ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## రైతులకు ఉలవల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ కల్లు మరి నాగరాజు

**మడకశిర, రూరల్ న్యూస్ :** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమరి గ్రామపంచాయతీ కేంద్రంలో బుధవారం మండల కన్వీనర్ కళ్ళుమరి నాగరాజు ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులకు ఉలవల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా పంచాయతీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## హాలుకూరులో ఘనంగా హనుమ జయంతి వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 03:** మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ ఆంజనేయస్వామి వారి జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వైసీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు వారి సన్నిహితులతో కలిసి హాజరైనారు. హాజరైన అతిధులకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలవార్త సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనారు.

## మండలం లో రైతు మీకోసం కార్యక్రమంలో సెరికల్చర్ డిపార్ట్మెంట్




**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలం కేరకెర పంచాయతీ రైతు నీకోసం కార్యక్రమం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సిరికల్చర్ డిపార్ట్మెంట్, ఎ డి స్ హనుమంతరాయప్ప, ఎ స్ ఓ సరోజినీ వీరాంజనేయులు టీ ఎ బాలరాజు మరియు అయేషా, వి స్ ఎ, నాయకులు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు సీజ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని వైఎస్ఆర్ కాలనీ లో అగ్రహారం అమేశ్వరి ఇంటిలో గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసినట్లు సమాచారం తెలుసుకున్న మండల సిఎస్ డిటి భాష, విఆర్ఓ రామకృష్ణ బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అమ్మేశ్వరి ఇంటిలో ఖాళీ సిలిండర్లలో.. గ్యాస్ ను నింపుతున్న సమయంలో అధికారులు గుర్తించారు. ఈ ఇంట్లో 20 గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ నింపిన సిలిండర్లను, మూడు ఖాళీ సిలిండర్లను ఎనిమిది కమర్షియల్ సిలిండర్లను, ఒక వేయింగ్ మిషన్ ను సిజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు అనంతపురం రూరల్ తహసిల్దార్ మోహన్ కుమార్, సి ఎస్ డి టి భాషా తెలియజేశారు.






# వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం..

**జిల్లా కలెక్టర్ శ్యామ్ సుందర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ రైతన్న మీకోసం కార్యక్రమానికి అనూహ్య స్పందన..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ సుందర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్లమడ మండల కేంద్రంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లాలో ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి సంబంధించి విశేష కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రత్యేక మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇరిగేషన్ అభివృద్ధికి చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా మెట్ట ప్రాంతాల్లో ఉన్న రైతులకు నీరు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని పత్తి చంద్రశేఖర్ ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి, సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి,మండల టిడిపి కన్వీనర్ శివశంకర్, జోనల్ 5 టిడిపి ఇన్చార్జ్ ఎస్ఐసి నర్సింహులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పశుసంవర్ధక అధికారి సుబదాస్, ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్ సిరికల్చర్, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ బుధవారం తాడేపల్లిలో కలిశారు. ఆయనతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, ఎస్టీ సెల్ నగర కార్యదర్శి యోగేష్ నాయక్‌లు వైఎస్ జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇటీవల అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడితే వైసీపీ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టిన విషయాన్ని వైఎస్ జగన్ దృష్టికి సాకే చంద్రశేఖర్ తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వివరాలను జగన్‌కు చూపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు వైఎస్ జగన్ తెలియజేశారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని, ధైర్యంగా పని చేయాలని వైఎస్ జగన్ సూచించారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిఐటియు జాతీయ మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని, ఈ మహా సభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు తెలిపారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామంలో ఉన్న ఐఓఎల్ డిపోలో పనిచేస్తున్న హమాలి కార్మికులతో పోస్టర్లు విడుదల చేశారు. మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిల భారత మహాసభలు ఆంధ్రప్రదేశ్లో జరగడం రాష్ట్రానికే గర్వకారణం అని తెలిపారు. స్వాతంత్రోద్యమ వారసత్వంలో పుట్టి కార్మికవర్గ ఆశయానికి అంకితమైన సంస్థ సిఐటియు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖ ఈ మహాసభలకు వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి నాగార్జున,తిరుపాలు, పెద్దన్న, మారుతి,మోహన్ బాబు, రమణ, అంజిన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ దాసరి వింగ్ స్టేట్ డైరెక్టర్ గా ఆనందకృష్ణ



**మడకశిర,మేజర్ న్యూస్:** బీసి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ( దాసరి వింగ్) స్టేట్ డైరెక్టర్ గా బుధవారం ఆనంద్ కృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయవాడ పట్టణంలోని బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ భవనం వద్ద బుధవారం ఆయన స్టేట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకట రత్నం, బీసీ వెల్ఫేర్ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం బిసి దాసరి సంక్షేమ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణ మాట్లాడుతూ, బీసీ మరియు దాసరి సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానన్నారు. బీసీ దాసరి సంఘం సంక్షేమం మరియు అభివృద్ధి కై నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



**మడకశిర, మేజర్ న్యూస్:** రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. మండల పరిధిలోని గంగుల వాయి పాల్యం గ్రామంలో బుధవారం గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు పంటలు పండించాలని తద్వారా ప్రజల ఆరోగ్యం, భూమి సారవంతంగా మారుతుందన్నారు. రైతులకు ఇన్పుట్ ప్రిపరేషన్, ప్రకృతి వ్యవసాయం మోడల్ లు పిఎండిఎస్, ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్స్ అదేవిధంగా ఘనజీవామృతం, ద్రవజీవామృతం తయారీ విధానం వంటి అంశాలపై వారు రైతులకు వివరించారు. . అనంతరం రైతు సేవా కేంద్రం సిబ్బంది సౌమ్య మాట్లాడుతూ, డ్రిప్ సిస్టమ్స్, పంటమార్పిడి వంటి అంశాలపై రైతులకు ఆమె వివరించారు., ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యాధునిక పరికరం

**ఐదు లక్షల విలువచేసే పరికరంతో పేదలకు త్వరిత వైద్యం అత్యవసర వైద్య విభాగంలో చికిత్స**



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 03 :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగానికి రూ. 5 లక్షల విలువచేసే ప్రత్యేకమైన అత్యాధునిక పరికరాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఈ పరికరాన్ని అందజేశారు. ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ అనలైజర్ (ఏ బిజీ) పరికరం అందించడం ద్వారా అత్యవసర వైద్య విభాగంలో వారికి ప్రస్తుతం రోగికి అందుబాటులో ఉన్న సోడియం, క్యాల్షియం, పొటాషియం, ఆక్సిజన్, లాక్టిక్ లెవెల్స్ తో పాటు ఊపిరితిత్తులలో కార్బన్ డయాక్సైడ్ ను అంచనా వేసేందుకు దీని ద్వారా రోగికి త్వరితగతిన చికిత్సలు అందించేందుకు ఈ పరికరం ఎంతగానో దోహదపడుతుంది. నగరంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో వినియోగించే ప్రత్యేకమైన పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వ సర్వజన మసుపత్రికి అత్యవసర వైద్య విభాగానికి వచ్చే రోగుల కోసం దీనిని ప్రత్యేకంగా వినియోగించనున్నట్లు అత్యవసర వైద్య విభాగం బృందం డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మనోహర్ రెడ్డి, డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ నూరుల్లా ఖాన్, డాక్టర్ దుర్గ తదితరులు వెల్లడించారు. ప్రత్యేకంగా వైద్య సేవలను అందించేందుకు ఇలాంటి పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వెల్లడించారు.

### పేద, కార్మిక, కర్షకుల సమస్యలపై

# సిపిఐ రాజీలేని పోరాటాలు

**- జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేద , కార్మిక, కర్షకుల సమస్యలపై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పేర్కొన్నారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ ఆవరణలో నిర్వహించనున్న సిపిఐ శత జయంతి వేడుకలను విజయవంతం కోసం పార్టీ జిల్లా సమితి పిలుపు భాగంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో బుధవారం మూడవరోజు విరాళాల సేకరణ కొనసాగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున హాజరై వ్యాపార సముదాయాలు, దుకాణదారుల వద్దకు వెళ్లి విరాళాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా తదితర ప్రజా సంఘాల నిర్మించి వెట్టి చాకిరి,విముక్తి కొరకు కార్మికులకు, కర్షకులకు, దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణలు ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలు సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ నిజాం ను గద్దె తింపడానికి, జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాలు భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అని తెలిపారు. సిపిఐ 100 సంవత్సరాల సంవత్సరాల పూర్తి వేడుకలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా , జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ , కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ హాజరవుతారని, ఈ మహాసభలకు ఉద్యమంలో పాల్గొన్న సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు పోతులయ్య,రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, అనంతపురం మండల కార్యదర్శి జి.నరేష్, రాప్తాడు మండల కార్యదర్శి ఆ.ర.రవీంద్ర, రూరల్ మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్,రాప్తాడు నియోజకవర్గ నాయకులు జి.శ్రీకాంత్, రాకెట్ల రాము, శాఖ కార్యదర్శులు అక్కులన్న, రెడ్డప్ప, నరసింహులు, ప్రసాదు, విజయ్ కుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.






# రైతు అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ పాఠశాల ఆవరణంలో రైతన్నా మీకోసం కార్యక్రమంను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కొరకు డ్రిప్ పైపులు సబ్సిడీతో అందించడమైనది. గత వైసిపి ప్రభుత్వం రైతులకు డ్రిప్ సబ్సిడీని ఆపివేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రైతులకు 100 శాతం సబ్సిడీ తో అలాగే ఇతర రైతులకి 90% సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ కి సంబంధించి పనిముట్లను అందించినట్లు తెలిపారు. అలాగే ఆధునిక పనిముట్లైన డ్రోన్ ను వ్యవసాయంలో ఉపయోగిస్తూ వ్యవసాయాన్ని ఆధునీకరణ చేసిన ఘనత మన విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 46,85,838 రైతుల ఖాతాలకు 6,310 కోట్ల రూ.లు జమ చేయడమైనది. 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం ద్వారా రైతులకు రూ.1654 కోట్ల లబ్ది చేకూర్చడమైనది. సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో సాగునీటి కాలువలు నిర్లక్ష్యానికి గురి అయినాయి. నిర్లక్ష్య కారణంగా హెచ్.ఎల్.సి. కాలువల్లో వ్యర్థాలు, బండరాళ్లు, కంపచెట్లు, తదితరాలతో రైతులకు సాగునీరు ప్రవహించ లేదు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల వ్యయంతో మిడ్ పెన్నారు డ్యాం గేట్లు మరమ్మతులు, సిమెంట్ కాంక్రీట్ పనులు చేపట్టడం, కాలువల్లో వ్యర్థాలను, బండరాలను కంప చెట్లను తొలగించి, రైతులకు సాగునీరు ఆయకట్టు వరకు అందించేందుకు కృషి చేశామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాల లక్ష్యంతో రైతులకు వ్యవసాయ లాభసాటి కావాలనే సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందని అన్నారు. ముఖ్యంగా కాలువల పూడికతీత, సకాలంలో నీటి విడుదల, వాననీటి సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందెల మెరుగైన సాగునీటి విధానంతో రైతు సేవలో కూటమి ప్రభుత్వం శరవేగంగా కృషిచేయడము జరుగుతున్నదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఏపీఓ భాగ్యలక్ష్మి,ఏపీఎం ఈశ్వరయ్య,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు,ఆయకట్టు ఛైర్మన్ బోయ సత్యనారాయణ,నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి,టిడిపి నాయకులు పట్నం నాగేష్ , లాయర్ ఈశ్వర్ రెడ్డి,కాయల అనిల్ కుమార్ యాదవ్ ,చలమయ్య యాదవ్ ,బండి పరుశురామ్ ,శ్రీనివాస నాయుడు,బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి,మాసూల చంద్రమోహన్ ,ప్రకాష్ ,డీలర్ సత్యనారాయణ,రాజబాబు,శంకరనారాయణ,జడేజా, సురేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ ,సర్పంచులు రాజు,రమేష్ ,బోయ రాముడు,ఉపేంద్ర యాదవ్ , కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధశాఖల అధికారులు,పలువురు రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ని కలిసిన వైసిపి నాయకులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి శింగనమల మాజీ మండల కన్వీనర్ చిక్కెళ్ళ బాలకృష్ణ,చిక్కెళ్ళ మల్లికార్జున, అంజన్ రెడ్డి,మహిళా నాయకురాలు రమాదేవి, ఓబులేసు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి కనకదాసు చిత్రపటాన్ని ఆయనకు బహూకరించడం జరిగింది.



## హిందూపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా "హిందూపురంను జిల్లా కేంద్రంగా చేస్తాం" అని హిందూపురం ప్రజలకు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకునే సమయం వచ్చిందనీ హిందూపురం ప్రజలు వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి అపారమైన ప్రేమ, నమ్మకం చూపించారన్నారు. ఇప్పుడు ఆ ప్రజల రుణం తీర్చే సువర్ణావకాశం మీ ముందుందనీ హిందూపురం జిల్లాగా ప్రకటించమని కోరితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పకుండా మీ అభ్యర్థనను గౌరవిస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. హిందూపురం జిల్లాగా అవ్వడానికి సుమారు 3లక్షల జనాభా, పట్టణాన్ని చుట్టుముట్టే జాతీయ రహదారులు, పలు పారిశ్రామిక వాడలు, సౌకర్యవంతమైన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, అనేక ప్రైవేట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఆసియాలోనే అతిపెద్ద చింతపండు మరియు మిర్చి యార్డులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య%-%విద్య%-%రవాణా సదుపాయాలు వంటి అన్ని అర్హతలు ఉన్నాయి. మీరు ఇచ్చిన ఈ హామీ నెరవేర్చకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హిందూపురం ప్రజలు ప్రశ్నించడమే కాకుండా నిలదీయడం కూడా జరుగుతుందన్నారు. పుర ప్రజల తరఫున మేము కోరుతున్నామన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థులు, యువకులు, మేధావులు, మహిళా సంఘాలు, వ్యాపారవేత్తలు, అన్ని ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ప్రారంభించాల్సిన పరిస్థితులు వస్తాయనీ ఇది పూర్తిగా హిందూపురం హక్కు కోసం చేసే న్యాయమైన ఉద్యమమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్ న్యాయవాదులు కృష్ణమూర్తి, రత్నకుమార్, ఉదయ సింహారెడ్డి, మురళి, అతిక్ వేణుగోపాల్ వర్మా రెడ్డి అబ్దుల్ రెహ్మాన్, చంద్ర, కదరిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపల్ కార్యాలయం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మునిసిపల్ కమీషనర్ వి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ ఛైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ వైకల్య సమస్యలపై అవగాహనను ప్రోత్సహించడం మరియు వైకల్యాలున్న వ్యక్తుల గౌరవం, హక్కులు మరియు శ్రేయస్సు కోసం మద్దతును సమీకరించడం ఈ దినోత్సవం లక్ష్యం కానీ సవాళ్లను అధిగమించడం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యం మరియు ప్రశంసనీయం ఒక సమాజంగా, వైకల్యాలున్న వ్యక్తులు వారు అర్హులైన జీవితాన్ని అనుభవించడానికి అనుమతించడం మన అత్యంత కర్తవ్యం అని తెలియజేశారు. అదేవిధంగా వికలాంగుల సంఘాలకు ఋణాలు మంజూరైన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. అలాగే కొంత మంది వికలాంగులకు పియం స్వనిధి లోన్స్ మరియు వ్యక్తిగత ఋణాలు మంజూరు పత్రాలు అందజేశారు. దివ్యాంగులు రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు



ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది. సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి వైకల్యాన్ని కలుపుకొని ఉన్న సమాజాలను పెంపొందించడం, అభివృద్ధి చెందుతున్న, సమానమైన సమాజాలను రూపొందించడంలో వికలాంగులు పోషించే ముఖ్యమైన పాత్రను నొక్కి చెబుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సి.ఓ.లు నాగేంద్ర, తౌసిఫ్, సదానంద, వరలక్ష్మి, గంగరత్న పట్టణ సమాఖ్య ఓ.బిలు సరస్వతి, శివ జ్యోతి, శంకరమ్మ, పట్టణ సమాఖ్య ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యం అథితులు హెచ్ఎం అమర్నాథ్ అధ్యక్షతన వహించారు. హెచ్ఎం అమర్నాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఎంతో గర్వంగా నిర్వహించి వారి యొక్క చట్టాలను వివరిస్తూ విరు వికలాంగులు కాదు విభిన్న ప్రతిభావంతులు అని పేర్కొన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లోను ముందంజలో ఉన్నారు ఉన్నారని చదువులో సంగీతంలో రకరకాల ముందంజలో ఉన్నారు వీరు దివ్యాంగులు కాదు వారు సకలాంగులతో పాటు సమానమని హెచ్ఎం అమర్నాథ్ తెలియజేశారు. అలాగే చెన్న మల్లప్ప మాట్లాడుతూ మన భవిత సెంటర్లో 42 మంది పిల్లలు ఉన్నారు గత ఐదు సంవత్సరాల నుంచి 62 మంది పదోతరగతి విద్యార్థులను తీర్చిదిద్దాము అలాగే 14 మంది దివ్యాంగుల విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేశారు పీఎం ప్రోగ్రాం ద్వారా 33 మంది పిల్లలకు మూడు వేల రూపాయలు చొప్పున వారి అకౌంట్లో వేశారు సర్వ శిక్ష అభియాన్ ద్వారా 54 మంది పిల్లలకు ప్రత్యేక అల్వెన్స్ ద్వారా అకౌంట్లో జమ చేశారు. ఈ విద్యా సంవత్సరానికి 15 మంది పిల్లలను స్కూల్లో అడ్మిషన్ చేశారని చెన్న మల్లప్ప తెలియజేశారు. అదేవిధంగా అదేవిధంగా దివ్యాంగులకు గేమ్స్ ఆటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన పిల్లలకు ప్రైజెస్ బహుమానం చేశారు. వికలాంగులకు 2016 చట్టము అమల్లోకి వస్తే వికలాంగులకు ఇంకా మంచి బెనిఫిట్ అవుతుందని జీవో రాజేష్ పేర్కొన్నారు. అలాగే వారి తల్లిదండ్రులతో పాటు వచ్చిన దివ్యాంగుల పాపకు హెచ్ఎం అమర్నాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల తల్లిదండ్రులు చెన్న మల్లప్ప, ఈరన్న, టీచర్లు, ఆర్టిటి జీవో రాజేష్, సూర్య పత్రిక రిపోర్టర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

